మన సమగ్ర
# ప్రజావాణి
తెలుగు డైలీ
RNI NO:TGTEL/25/A5443
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY
రాజన్న సిరిసిల్ల | బుధవారం | 01.04.2026 | సంపుటి : 01 | సంచిక : 85 | పేజీలు : 08 | వెల : 2/-
RAJANNA SIRICILLA | WEDNESDAY | 01.04.2026 | Volume : 01 | Issue : 85 | Pages : 08 | Cost : 2/-




## ఏప్రిల్ 2 నుంచి పెద్ద ఎత్తున
# గ్రామసభలు

- సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరణ
- అభివృద్ధిపై ప్రజలకు అవగాహన
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్,మార్చి 31 :** ప్రజా పాలన -ప్రజా ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రజా పాలన -ప్రజా ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2 నుంచి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న గ్రామసభలను పెద్ద ఎత్తున నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం సాయంత్రం ఆయన ప్రజాభవన్ నుంచి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా తదితరులు పాల్గొన్నారు. గ్రామ సభలు నిర్వహించే క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఒకే తరహాలో నిర్వహించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్లను డిప్యూటీ సీఎం ఆదేశించారు. మొదట ముఖ్యమంత్రి సందేశం వినిపించి ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పెద్ద ఎత్తున చదివి వినిపించాలని సూ చించారు. రైతు భరోసా లబ్దిదారుల పేర్లు, 200 యూనిట్ల విచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల మిగతా2లో...

## ఆటో సర్వీసులకు
# గ్యాస్ కొరత

- తక్షణమే సమస్య పరిష్కరించండి: కేంద్రమంత్రి హరిదీప్ సింగ్ పూరికి ఉత్తమ్ లేఖ



**హైదరాబాద్,మార్చి 31 :** హైదరాబాద్‌లో ఎల్‌పీజీ ఆటోరిక్షాలు ఎదుర్కొంటున్న గ్యాస్ కొరతపై కేంద్ర మంత్రి హరిదీప్ సింగ్ పూరికి రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి లేఖ రాశారు. ఆటో కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే అదనపు ఎల్‌పీజీ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. గృహ అవసరాల కోసం డొమెస్టిక్ ఎల్‌పీజీ సరఫరా 100 శాతం కొనసాగించాలని కోరారు. కమర్షియల్ ఎల్‌పీజీ పంపిణీపై కేంద్ర మార్గదర్శకాలు అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో ఆటో ఎల్‌పీజీ రంగం తీవ్రంగా ప్రభావి తమైందన్నారు. తెలంగాణలో సుమారు 1 లక్ష ఎల్‌పీజీ ఆటోరి క్షాలు రోడ్లపై నడుస్తున్నాయి. ప్రభుత్వ సంస్థల వాటా కేవ లం 20 శాతం మాత్రమే ఉంది. ప్రైవేట్ కంపెనీలు 80 శాతం మార్కెట్‌ను ఆక్రమించాయి. రాష్ట్రవ్యాప్తంగా 110 ప్రైవేట్ ఎల్‌పీజీ ఔట్‌లెట్లు ఉన్నాయి. రోజుకు సుమారు 55 మెట్రిక్ టన్నుల ఆటో ఎల్‌పీజీ కొరత ఏర్పడింది. అనేక ప్రైవేట్ ఔట్‌లెట్లు మిగతా2లో...



## ఒంటిమిట్టలో వైభవంగా
# బ్రహ్మోత్సవాలు

- నేటి కళ్యాణోత్సవానికి సిఎం చంద్రబాబు దంపతుల రాక

**ఒంటిమిట్ట,మార్చి 31 :** ఒంటిమిట్టలోని ప్రసిద్ధ కోదండరామ స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మో త్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.ఇందులో భాగంగా ఏప్రిల్ 1 బుధవారం రాత్రి ఒంటిమిట్ట సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా జరగనుంది. ఈ మహోత్సవానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మిగతా2లో...



- కేరళ ప్రచారం కోసం 30ననే అసెంబ్లీ వాయిదా
- కాళేశ్వరంపై కేంద్రమంత్రి వ్యాఖ్యలు సరికావు
- మీడియా సమావేశంలో బిఆర్ఎస్ నేత హరీష్

## అసెంబ్లీలో సమస్యలు చర్చకు
# రాకుండా చేశారు

**హైదరాబాద్,మార్చి 31 :** ప్రజా సమస్యలు చర్చకు రాకుండా వివిధ కారణాలతో అసెంబ్లీ సమయాన్ని వృధా చేశారని మాజీ మంత్రి, డిప్యూటీ ఎ÷-లోర్ లీడర్ హరీష్ రావు అన్నారు. అసెంబ్లీని ఇష్టం వచ్చినట్లు నడిపారని.. అసెంబ్లీలో టీ బ్రేక్ అని చెప్పి, ముఖ్యమంత్రి ఢిల్లీ నుండి వస్తున్నాడని ఒకరోజు, కేరళ నుండి వస్తున్నాడని ఒకరోజు.. నాలుగు గంటలు వృథా చేశారన్నారని ఆరోపించారు. మీడియా సమావేశంలో హరీష్ రావు మాట్లాడుతూ.. ఒకరోజు పెండ్లి ఉందని పోతరు, ఒకరోజు ÷నాన్స్ మినిస్టర్ ప్రిపేర్ అవుతున్నాడని అని సభ ఆపేస్తారు. అసలు సభకు వచ్చి ప్రిపేర్ అవుతారా, ప్రిపేర్ అయ్యాక సభకు వస్తారా..? అని హరీష్ రావు ప్రశ్నించారు. ఒకరోజు విద్యుత్ ఉద్యోగులకు చెక్కులు ఇవ్వాలని 4 గంటలు వృథా చేశారని.. మండిపడ్డారు. కేరళ ఎన్నికల కోసం శాసనసభని 30వ తేదీనే బంద్ పెట్టారు. కేరళ ఎన్నికలు మీకు మిగతా2లో...



## చల్లపల్లి
# పోలీస్‌స్టేషన్‌లో పేలుడు

- నలుగురు పోలీసులకు గాయాలు

**విజయవాడ,మార్చి 31 :** కృష్ణా జిల్లా చల్లపల్లి పోలీస్‌స్టేషన్‌లో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో నలుగురు పోలీసులకు తీవ్రగాయాలయ్యాయి. మందుగుండు సామగ్రిని పోలీసులు బయట నుంచి తీసుకొచ్చి పీఎస్‌లో పరిశీలిస్తుండగా ఈ ఘటన చోటుచేసుకున్నట్లు సమాచారం. గాయపడిన వారిలో ఎస్సైతో పాటు పోలీసు వాహన డ్రైవర్ దుర్గాంజనేయులు, ఇద్దరు కానిస్టేబుళ్లు ఉన్నారు. వీరిని వెంటనే స్థానికంగా ఉన్న ఓ ఆస్పత్రికి తరలించి చికిత్స మిగతా2లో...

## అసోంలో మహిళలకు మూడువేల తాయిలం

- 31 హామీలతో బిజెపి మేనిఫెస్టో విడుదల




**గౌహతి,మార్చి 31 :** త్వరలో ఎన్నికలు జరగనున్న అస్సాంలో మంగళవారం బిజెపి సంకల్ప పాత్ర పేరుతో 31 హామిలతో మేనిఫెస్టోను విడుదల చేసింది. ఈ హామిల్లో కీలకంగా ఉమ్మడి పౌరస్మృతి (యుసిసి), మహిళలకు అరుణోదరు పథకం కింద నెలకు మూడువేల రూపాయల్ని నేరుగా తమ బ్యాంకు అకౌంట్లలో జమ చేయడం వంటివి ఉన్నాయి. మేనిఫెస్టో విడుదల సందర్భంగా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ మాట్లాడుతూ.. 'అస్సాంని ప్రకాశవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దడమే బిజెపి లక్ష్యంగా పెట్టుకుంది' అని ఆయన అన్నారు. ఉత్తరాఖండ్, గుజరాత్ రాష్ట్రాల మాదిరిగానే అస్సాంలో కూడా యుసిసిని అమలు చేయడమే బిజెపి అజెండా మిగతా2లో...

## నలంద ఆలయంలో వద్ద తొక్కిసలాట

- 8మంది మహిళా భక్తులు మృత్యువాత



2లో

## కేరళలో రాహుల్ ఉధృత ప్రచారం

ఎల్‌డిఎఫ్‌తో బిజెపి కుమ్మక్కు

అందుకే శబరిమల ఘటనపై మాట్లాడడం లేదు

మరోమారు విమర్శలు గుప్పించిన కాంగ్రెస్ నేత



2లో



## మార్జిన్ కోసం చికెన్ దుకాణాదారుల ఆందోళన

- నేటి నుంచి బంద్ పాటిస్తామని ప్రకటన

**హైదరాబాద్,మార్చి 31 :** తెలంగాణలో నేటి నుంచి చికెన్ దుకాణాలు బంద్ కానున్నాయి. పౌల్ట్రీ కంపెనీలు మార్జిన్‌లు పెంచే వరకు నిరవధిక బంద్ పాటిస్తా మని చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ మిగతా2లో...

## ట్యాంక్ బండ్ శివకు 5లక్షల ఆర్థిక సాయం

- అందచేసిన సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,మార్చి 31 :** ట్యాంక్ బండ్ శివకు ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాయం అందించారు. కుటుంబానికి రూ.5 లక్షలు ఆర్థికసాయంతో పాటు అతని కుమారుడు వేణుమాధవ్ కు హోం గార్డు ఉద్యోగ నియామకపత్రం అందజేసారు. ట్యాంక్ బండ్ పై ఎంతో మంది ప్రాణాలను కాపాడిన శివ గురించి ఇటీవల ముఖ్యమంత్రి దృష్టికి చేరింది. ట్యాంక్ బండ్ శివ దీన పరిస్థితిని అర్థం చేసుకున్న సిఎం అతడిని ఆదుకోవడానికి నిర్ణయించారు.ఉపాధి లేక కుటుంబ పోషణ భారమై ఇబ్బందులు పడుతున్న ట్యాంక్ బండ్ శివకు ఆర్థిక సాయం మిగతా2లో...

# ఏప్రిల్ 2 నుంచి పెద్దఎత్తున గ్రామసభలు

(మొదటి పేజీ తరువాయి)

జాబితాను సాధ్యమైనంతవరకు గ్రామ సభలో చదివి వినిపించాలని ఆదేశించారు. ఇప్పటివరకు ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు జూన్ 2 నుంచి అందరికీ జీవిత బీమా అమలు చేయబోతున్న విషయాన్ని వివరించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం ఆ కార్యక్రమంలో భాగంగా మూడు రోజులపాటు గ్లాస్ పాలు, మూడు రోజులపాటు రాగి జావా అందిస్తున్న విషయాన్ని వివరించాలన్నారు. ఇంటర్ కళాశాలల విద్యార్థులకు కొత్తగా మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్న విషయం అందరికీ తెలిసేలా వివరించాలన్నారు. వీటిని వివరించే క్రమంలో సాంస్కృతిక శాఖ, పౌర సంబంధాల శాఖ సహాయ సహకారాలు తీసుకోవాలన్నారు. గ్రామపంచాయతీలకు పెద్ద ఎత్తున నిధులు విడుదల చేస్తున్నాం, గ్రామాల వారిగా విడుదలైన నిధుల వివరాలను అందుబాటులో పెట్టుకుని గ్రామసభ రోజు ఆ గ్రామానికి ఎంత చేరిందో ప్రకటించాలి అన్నారు. ÷-రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతం అవుతున్న తీరును ఎప్పటికప్పుడు చీఫ్ సెక్రటరీ మరియు ప్రణాళికా శాఖ జిల్లా కలెక్టర్ ల నుంచి సమాచారం సేకరిస్తారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకే పరిమితం కాదు మౌలిక సదుపాయాల అభివృద్ధి, సేవా రంగాన్ని అభివృద్ధి చేస్తూ ముందుకు

# ఆటో సర్వీసులకు గ్యాస్ కొరత

(మొదటి పేజీ తరువాయి)

డ్రై అవుట్ పరిస్థితి నెలకొంది. ప్రజా రవాణాలో అంతరాయం, ప్రజల్లో ఆందోళన కొనసాగుతోంది. ప్రైవేట్ కంపెనీలకు ఖాజల నుంచి సరఫరా అంతరాయం ఏర్పడిందని లేఖలో మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ ఔట్‌లెట్లలో ఆటో ఎల్‌పీజీ అందుబాటు ఉంచాలని విజ్ఞప్తి చేశార. ప్రైవేట్ కంపెనీలకు తక్షణ సరఫరా కల్పించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఔట్‌లెట్లలో లీటర్‌కు రూ.75, ప్రైవేట్ ఔట్‌లెట్లలో లీటర్‌కు రూ.93 వరకు విక్రయిస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ లేఖలో పేర్కొన్నారు. ధరల పెరుగుదలపై నియంత్రణ చర్యలు అవసరమని.. కేంద్రం తక్షణ జోక్యం వల్ల ప్రజా రవాణా సేవలు నిలకడగా కొనసాగుతాయని స్పష్టం చేశారు.

# అసెంబ్లీలో సమస్యలు చర్చకు రాకుండా చేశారు

(మొదటి పేజీ తరువాయి)

అవసరం ఏమో..? తెలంగాణ ప్రజలకు, బీఆర్ఎస్ పార్టీకి శాసనసభ ముఖ్యం, ప్రజా సమస్యలు ముఖ్యమని హరీష్ రావు స్పష్టం చేశారు. శాసనసభలో పహిల్వాన్లు అని రేవంత్ రెడ్డి అంటాడు, కత్తులతో తలలు తీసేస్తామని ఇంకో సభ్యుడు అంటాడు. మరి ఇవన్నీ ఎథిక్స్ కమిటీకి రిఫర్ చేయరా..? కాంగ్రెస్ సర్కార్‌ను హరీష్ రావు ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ఎన్నోసార్లు అనాగరిక భాష మాట్లాడాడు, మరి అది రిఫర్ చేయరా ఎథిక్స్ కమిటీకి..? అని అడిగారు. మీరు అసెంబ్లీలో మా గొంతు నొక్కే ప్రయత్నం చేసినా, ప్రజాక్షేత్రంలో మిమ్మల్ని నిలదీస్తూనే ఉంటామని హరీష్ రావు హెచ్చరించారు.

రేవంత్ రెడ్డి, సీఆర్ పాటిల్ వ్యాఖ్యలకు మధ్య తేడా లేదని హరీష్ రావు అన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వమే అన్ని అనుమతులు ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వం, కేంద్ర మంత్రులు, సుప్రీంకోర్టు కూడా కాళేశ్వరం చాలా గొప్ప ప్రాజెక్టు అని ప్రశంసించాయి. నితిన్ గడ్కరీ, పీవీ నరసింహన్ లాంటి ఎందరో ప్రముఖులు కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణాకు వరప్రదాయిని అని అన్నారు.

కేవలం బీఆర్ఎస్ పార్టీ మీద బు రదజల్లడానికే కాళేశ్వరం గురించి తప్పుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఒక్క రూ.50 కోట్లు ఇస్తే ఇంకొక 2 లక్షల ఎకరాల ఆయకట్టు వస్తుందని, రెండేళ్ల నుండి దాదాపు 20 లేఖలు రాస్తున్నా ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందిస్తలేదని అన్నారు. మీకు మా మీ ద కోపం ఉంటే తీర్చుకోండి.. కానీ ఆ కోపాన్ని రైతుల మీద చూపకండని హరీష్ రావు విజ్ఞప్తి చేశారు.

# ఉచిత బస్సుతో మహిళలకు మేలు

**పదివేల కోట్లు ఆదాచేసిన మహిళలు**

**ఆర్టీసీ అభివృద్ధికి అనేక చర్యలు**

**మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి**

**హైదరాబాద్,మార్చి 31 :** తెలంగాణ ప్రజా భవన్ వేదికగా మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ ప్రగతిపై కీలక ప్రకటన చేశారు. ప్రజా పాలన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించామని ఆయన గుర్తుచేశారు. డిసెంబర్ 9, 2023న ప్రారంభమైన మహాలక్ష్మి పథకం అద్భుత ఫలితాలను ఇస్తోందని మంత్రి వెల్లడించారు. ఇప్పటివరకు 290 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణించి.. దాదాపు 10 వేల కోట్ల రూపాయలను ఆదా చేసుకున్నారని తెలిపారు. మహిళా ప్రయాణికులను కేవలం ప్రయాణికులుగా మాత్రమే కాకుండా, వారిని ఆర్టీసీకి యజమానులను చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.ప్రతిరోజూ 65 లక్షల మంది ప్రయాణికుల్లో 40 లక్షల మంది మహిళలే ఉంటున్నారని.. 97 డిపోల పరిధిలో రోజూ 35 లక్షల కిలోమీటర్లు బస్సులు తిరుగుతున్నాయని మంత్రి పొన్నం తెలిపారు. ఈ భారీ లక్ష్యాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్న డ్రైవర్లు, కండక్టర్లకు ఆయన ప్రభుత్వం తరపున ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా రాఖీ వంటి పండుగ దినాల్లోనూ కుటుంబాలకు దూరంగా ఉండి సేవలందించిన కార్మికుల కృషి వెలకట్టలేనిదని కొనియాడారు. ఎలక్ట్రిక్ బస్సుల విషయంలో కొందరు కావాలని తప్పుదోవ పట్టిస్తున్నారని, యూనియన్ల పేరుతో రెచ్చగొట్టే చర్యలను మానుకోవాలని హెచ్చరించారు. తెలంగాణకు ఆర్టీసీయే లైఫ్ లైన్ అని ప్రజల రవాణా అవసరాలను తీర్చడంలో ఆర్టీసీ అగ్రస్థానంలో ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆర్టీసీని రాష్ట్రంలోని ప్రతి మూలకు చేర్చేందుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామన్నారు. నియోజకవర్గాల వారీగా కొత్త రూట్లు, కొత్త బస్సులు , బస్ స్టేషన్ల అభివృద్ధిపై ప్రజా ప్రతినిధుల నుంచి నివేదికలు తీసుకున్నట్లు తెలిపారు. ఇప్పటికే హైదరాబాద్‌లో 340 కొత్త రూట్లలో బస్సులను ప్రారంభించామని త్వరలో రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని సర్వీసులు అందుబాటులోకి వస్తాయని స్పష్టం చేశారు. కార్మికుల సంక్షేమంపై స్పందిస్తూ.. బకాయిలను తీరుస్తున్నామని, యూనియన్ల ఏర్పాటు, ఆర్టీసీ విలీనం అంశాలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని మంత్రి పొన్నం వెల్లడించారు.



# పసుపు రైతులకు ప్రభుత్వం భరోసా

**తడిసిన పసుపు కొనుగోళ్లకు నిర్ణయం**

**మార్కెట్‌యార్డు అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశం**

**హైదరాబాద్,మార్చి 31 :** పసుపు రైతులకు ప్రభుత్వం పూర్తి అండగా ఉం టుందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల అన్నారు. తేమ కలిగిన పసుపును కోతలు లేకుండా కొనుగోలు చేస్తామన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తేమ శాతం పేరుతో రైతులను ఇబ్బం దులకు గురి చేయొద్దన్నారు. రైతులను ఇబ్బంది పెడితే మార్కెట్ అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిజామాబాద్ మార్కెట్‌కు పసుపు భారీగా వస్తోంది. 1,500 టార్పాలిన్ల పంపిణీ కోసం



బిడ్డింగ్ పూర్తి చేశాం. పసుపు కొనుగోళ్లు వేగంగా చేపట్టాలని అధికారులను ఆదేశించాం. మేలు రకం పసుపు పంటకు ప్రభుత్వం ఖరారు చేసిన ధర చెల్లిస్తున్నాం. రైతులకు చెల్లింపులు సక్రమంగా జరగాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశాం అని తుమ్మల పేర్కొన్నారు. మంగళవారం నాడు మీడియాతో మాట్లాడిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు..పసుపు రైతులకు ఊరటనిస్తూ కీలక ఆదేశాలు జారీ చేశారు. అకాల వర్షాలతో పసుపు పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని చెప్పారు. తడిసిన పసుపును కోతలు లేకుండా కొనుగోలు చేయాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. తేమ పేరుతో రైతులను ఇబ్బంది పెట్టొద్దని అధికారులను హెచ్చరించారు. మార్కెట్ యార్డు అధికారులు రైతులను ఇబ్బంది పెడితే.. కఠిన చర్యలు తీసుకుంటామంటూ మంత్రి తుమ్మల వార్నింగ్ ఇచ్చారు. . నిజామాబాద్ మార్కెట్‌కు భారీగా పసుపు వచ్చిందన్నారు. 4,500 కుప్పలు (27,400 బస్తాలు) యార్డుకు చేరిందన్నారు. 500 కుప్పలు బహిరంగ ప్రదేశాల్లో నిల్వ ఉందని చెప్పిన మంత్రి.. పసుపు రక్షణకు 1,500 టార్పాలిన్‌లు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.

# కేరళలో రాహుల్ ఉద్ధృత ప్రచారం

**తిరువనంతపురం,మార్చి 31 :** కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో రాహుల్ ప్రచారం ఉధృతం చేశారు. వరుసగా రెండోరోజు ఆయన వివిధ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. అయితే అధికార అధికార లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్, బీజేపీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. సిద్ధాంతాలకు వ్యతిరేకంగా బీజేపీతో ఎల్డీఎఫ్ జత కట్టిందని ఆరోపించారు. అందువల్లే ఈ ఎన్నికల్లో ఎల్డీఎఫ్ గెలవాలని మోదీ కోరుకుంటున్నారని అన్నారు. బీజేపీతో కూడిన ఎల్డీఎఫ్‌కు, కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్‌కు మధ్యే ఎన్నికల పోరాటం జరుగుతోందన్నారు. కన్నూరులో మంగళవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో రాహుల్ మాట్లాడారు. స్వతంత్ర అభ్యర్థులుగా పోటీచేస్తున్న సీపీఎం మాజీ నేతలు వి.కున్హికృష్ణన్, టీవీ గోవిందన్‌లు కూడా రాహుల్ ప్రసంగించిన వేదికపై పాల్గొన్నారు. ఈ ఎన్నికలు రెండు సిద్ధాంతాలకు మధ్య జరుగుతున్న పోరని, తొలిసారి బీజేపీ-లెఫ్ట్ ఫ్రంట్ చేతులు కలపడం అంతా చూస్తున్నామని రాహుల్ అన్నారు. బీజేపీతో ఎల్డీఎఫ్ జత కట్టడం ఇష్టంలేకనే ఆ పార్టీలోని కొందరు సీనియర్లు యూడీఎఫ్ మద్దతుతో స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారని చెప్పారు. లెఫ్ట్ ఫ్రంట్ ఇంకెంతమాత్రం వామపక్ష పార్టీ కాదని, అతివాద రైట్‌వింగ్ పార్టీ అని పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఎక్కడకు వెళ్లినా ఆలయాలు, మతం గురించి మాట్లాడతారని.. కానీ ఇక్కడకు వచ్చినప్పుడు మాత్రం శబరిమల ఆలయంలో బంగారం తాపడాలు మాయం కావడంపై ఎందుకు మాట్లాడటం లేదని రాహుల్ ప్రశ్నించారు. రాష్ట్రంలో లెఫ్ట్ ఫ్రంట్ తిరిగి గెలవాలని ఆయన కోరుకుంటున్నారని చెప్పడానికి ఇంతకంటే నిదర్శనం లేదని అన్నారు. సీపీఎంను బీజేపీ కంట్రోల్ చేస్తోందని, యూడీఎఫ్‌ను మాత్రం కాదని చెప్పారు. తనకు సవాల్ విసరగలిగే సత్తా కాంగ్రెస్‌కు మాత్రమే ఉందనే విషయం మోదీకి బాగా తెలుసునని అన్నారు. మోదీని కాంగ్రెస్ ప్రతిఘటించడం అందరికీ తెలుసునని, కానీ మోదీని కేరళ సీఎం కానీ, కేరళ సీఎంను మోదీ కానీ విమర్శించడం ఎవరూ విని ఉండరని రాహుల్ అన్నారు.

# ఒంటిమిట్టలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

దంపతులు హాజరవుతారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్వామి వారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సీఎం దంపతులు సమర్పించనున్నారు. కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణం, పుర వీధులు రంగురంగుల దీపాలు, ప్రకాశవంతమైన ప్రదర్శన బోర్డులతో అలంకరించారు. భక్తుల సౌకర్యార్థం తగిన ఏర్పాట్లు చేయడంతో పాటు, పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. మార్చి 26న అంకురార్పణతో ప్రారంభమైన ఈ ఉత్సవాలు ఏప్రిల్ 5 వరకు వైభవంగా జరగనున్నాయి. బ్రహ్మోత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శనం చేసుకుంటున్నారు. మంగళవారం ఉదయం మోహిని అలంకారంలో కోదండరాముడు భక్తులకు దర్శనమిస్తున్నాడు. ఇవాళ రాత్రి గరుడ వాహనంపై ఒంటిమిట్ట పురవీధుల్లో స్వామి వారి ఊరేగింపు నిర్వహించనున్నారు.

# చల్లపల్లి పోలీస్‌స్టేషన్‌లో పేలుడు

(మొదటి పేజీ తరువాయి)

అందిస్తున్నారు. పేలుడు ధాటికి పీఎస్‌లోని ఫర్నిచర్, బయట నిలిపి ఉంచిన వాహనాలు దెబ్బతిన్నాయి. చల్లపల్లి సీఐ కేవీఎస్ రావు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. పేలుడుకు గల కారణాలపై ఆరా తీస్తున్నారు. పీఎస్‌లో పేలుడు ఘటనపై రాష్ట్ర హోంమంత్రి అనిత స్పందించారు. జిల్లా ఎస్పీతో ఆమె మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. గాయాలపాలైన పోలీసులకు మెరుగైన వైద్యం అందించాలని అనిత ఆదేశించారు.

# అసోంలో మహిళలకు మూడువేల తాయిలం

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. అలాగే లవ్ జీహాద్‌కు వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటాం అని ఆయన అన్నారు. యుసిసిని రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల పరిధిలోకి వచ్చే ప్రాంతాల నుంచి మినహాయిస్తామని, గిరిజన వర్గాల్లో దీని అమలు చేయమని ఆయన అన్నారు. రద రహిత అస్సాంను మార్చేందుకు రాబోయే రెండేళ్లలో 18 వేల కోట్లను ఖర్చు చేస్తాం. లక్షపతి దీదీ పథకం కింద 40 లక్షల మంది మహిళలకు 25 వేల రూపాయలు అందిస్తాం. వచ్చే ఐదేళ్లలో రెండు లక్షల జాబ్‌లు ఇస్తాం. ఒక జిల్లా, ఒక కళాశాల, ఒక విశ్వవిద్యాలయం, ఒక ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేస్తాం. అరుణోదరు పథకం కింద ఇస్తున్న రూ. 1250లను పెంచి మహిళలకు 3,000లు అందించడానికి ప్రయత్నిస్తాం అని హిమంతబిశ్వ శర్మ అన్నారు. మేనిఫెస్టో విడుదల కార్యక్రమంలో సిఎం హిమంత బిశ్వ శర్మ, కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, సర్బానంద సోనోవాల్, ఆ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు దిలీప్ సైకియా హాజరయ్యారు.ం

# నలంద ఆలయంలో వద్ద తొక్కిసలాట

**పాట్నా,మార్చి 31 :** బీహార్‌లోని నలందలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. నలందలో ఒక ఆలయం వద్ద తొక్కిసలాట జరిగింది. నలంద జిల్లాలోని శీతలా మాత ఆలయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది మృతి చెందారు. అందరూ మహిళలే కావడం గమనార్హం.ఈ ఘటనలో మరో 12 మందికి పైగా గాయపడ్డారు. అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఈ తొక్కిసలాట చోటు చేసుకుంది. నలంద జిల్లాలోని బీహార్ షరీఫ్‌కు దాదాపు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న మఘ్రా గ్రామంలోని శీతలాష్టమి ఆలయం వద్ద ఈ తొక్కిసలాట జరిగింది. చైత్ర మాసంలోని చివరి మంగళవారం కావడంతో, ఆలయానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అధిక సంఖ్యలో మహిళలు మంగళవారం నాడు ఈ గుడికి వస్తుంటారు. నిర్వహణ లోపం కారణంగానే ఈ తొక్కిసలాట జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పదుల సంఖ్యలో మహిళలు స్పృహ తప్పిపోడిపోయిన దృశ్యాలు కలవరపెడుతున్నాయి. బాగా రద్దీగా ఉండడంతో అంబులెన్స్‌లు కూడా అక్కడకు చేరుకోవడం ఇబ్బందిగా మారింది. గాయపడిన వారికి స్థానికులు సపర్యలు చేస్తున్నారు. చేతులతో ఎత్తుకుని అంబులెన్స్‌ల వద్దకు తీసుకెళ్తున్నారు.

# మార్జిన్ కోసం చికెన్ దుకాణదారుల ఆందోళన

(మొదటి పేజీ తరువాయి)

హెచ్చరించింది. గతంలో కంటే మార్జిన్ ఇప్పుడు తక్కువగా ఇస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. గతంలో పౌల్ట్రీ వాళ్లు రిటైల్ దుకాణాలకు కిలోకు రూ.26 మార్జిన్ ఇచ్చేవారని, గత ఇరవై ఏళ్లుగా ఇదే మార్జిన్ ఇస్తున్నారని, ఇటీవల ఈ మార్జిన్ రూ.16 కు తగ్గించారని దుకాణ యజమానులు ఆందోళన వ్యక్తంచేశారు.కేజీ చికెన్ మార్జిన్ రూ.30 ఇవ్వాలని ఓనర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. అందుకే మార్జిన్ పెంచే వరకు రేపటి నుంచి నిరవధిక బంద్‌కు పిలుపునిస్తున్నట్లు తెలిపింది. ప్రస్తుతం చికెన్ విక్రయాలపై వస్తున్న లాభాలు తక్కువగా ఉండటంతో షాపులు నిర్వహించడం కష్టంగా మారినట్లు అసోసియేషన్ నాయకులు చెబుతున్నారు. తక్కువ మార్జిన్ వల్ల వ్యాపారుల జీవనోపాధి సవాల్‌గా మారిందని అంటున్నారు. తమ సమస్యలు పరిష్కారమయ్యే వరకు నిరసన కొనసాగుతుందని తెలిపారు.

# ట్యాంక్ బండ్ శివకు 5లక్షల ఆర్థిక సాయం

(మొదటి పేజీ తరువాయి)

అందించాలని నిర్ణయించారు. ట్యాంక్ బండ్ శివకు అవసరమైన సాయం అందించాలని కొద్ది రోజుల క్రితం అధికారులను ఆదేశించారు. ఉపాధి కోసం ట్యాంక్ బండ్ సమీపంలో ఒక స్విమ్మింగ్ పూల్ నిర్మించి ఇవ్వాలని ట్యాంక్ బండ్ శివ కోరారున ఆ దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను సిఎం ఆదేశించారు. శివ కుటుంబానికి డబుల్ బెడ్రూం ఇల్లు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. సీఎం చేతులమీదుగా సాయం అందుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేసిన ట్యాంక్ బండ్ శివ, కుటుంబసభ్యులు.

# మాకు సాయం చేయలేదుగా.. ఇక మీ క్రూడ్ ఆయిల్‌ను మీరే తెచ్చుకోండి: ట్రంప్

**ఇరాన్, మార్చి 31 :**ఇరాన్‌పై దాడుల్లో తమకు సహకరించని దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా తన అసంతృప్తిని వెళ్ళగక్కారు. యూఎస్‌కు సహకరించని దేశాలు హోర్ముజ్ జలసంధికి వెళ్లి ముడి చమురును తెచ్చుకోవాలని అన్నారు. అది కుదరకపోతే అమెరికా నుంచి ముడి చమురును కొనుగోలు చేయాలని సూచించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో ఆయన పోస్టు పెట్టారు.'ఇరాన్ విషయంలో యూఎస్‌కు సాయం చేయక చివరకు హోర్ముజ్ జలసంధి నుంచి చమురును తెచ్చుకోలేకపోతున్న బ్రిటన్ వంటి దేశాలకు నేను ఒక సూచన చేస్తున్నాను. మీకు రెండు మార్గాలు ఉన్నాయి. ఒకటి యూఎస్ నుంచి ముడి చమురును కొనుగోలు చేయాలి. మా వద్ద అది సమృద్ధిగా ఉంది. రెండోది కాస్త ధైర్యాన్ని కూడగట్టుకుని హోర్ముజ్‌కు వెళ్లి చమురును తెచ్చుకోవాలి. మీ కోసం మీరు పోరాడటాన్ని ఇకపై మీరు నేర్చుకోవాలి. యూఎస్ మీకు ఎల్లప్పుడూ సాయంగా వస్తుందని అనుకోవద్దు. మీరూ మాకు సహాయం చేయలేదన్న విషయాన్ని మర్చిపోవద్దు. ఇరాన్ దాదాపుగా తుడిచిపెట్టుకుపోయింది. కష్టమైన ఈ పనిని మేము పూర్తి చేశాము. ఇక మీ ముడి చమురును మీరే వెళ్లి తెచ్చుకోండి' అని ట్రంప్ పోస్టు పెట్టారు.గల్ఫ్ ఉద్రిక్తతలు మొదలై నెల రోజులు దాటిపోయినా ఇరాన్ ఇప్పటికీ హోర్ముజ్‌పై తన పట్టును సడలించని విషయం తెలిసిందే. ఈ జలసంధి మీదుగా చమురు రవాణా కు ఆటంకాలు ఏర్పడటంతో అంతర్జాతీయ మార్కెట్స్‌లో ముడి చమురు ధరలు ఆకాశాన్ని అంటు తున్నాయి.

# పొంగులేటికి వత్తాసు పలుకుతున్న ప్రభుత్వం

● ప్రభుత్వ తీరుపై దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఫైర్

**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం మార్చి 31** మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అక్రమాలకు బహిరంగంగా వత్తాసు పలుకుతున్న ప్రభుత్వ వైఖరిపై దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారు ఆగ్రహం వ్యక్తం చేశారు.. దుబ్బాక లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో అయన మాట్లాడారు..నిషేధిత భూముల్లో జరుగుతున్న పొంగులేటి ఆక్రమణలు ప్రజాస్వామ్యానికి, చట్టానికి విరుద్ధమని ఆయన ఘాటుగా విమర్శించారు.ఈ అంశంపై తక్షణమే సమగ్ర నిజ నిర్ధారణ జరపాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన గట్టిగా డిమాండ్ చేశారు. ప్రభుత్వము మౌనంగా ఉండటం అనేది అక్రమాలకు మద్దతు ఇచ్చినట్టే అవుతుందని, ప్రజల విశ్వాసాన్ని ద్రోహం చేసినట్టే అవుతుందని ఆయన హెచ్చరించారు."ప్రజల భూములు కబ్జా చేయడం సహించేది లేదు... అధికార దుర్వినియోగం చేస్తే చూస్తూ ఊరుకోము... నిజం వెలుగులోకి రాకపోతే, న్యాయం



జరిగే వరకు పోరాటం ముమ్మరం చేస్తాం" అని ఆయన స్పష్టం చేశారు.ప్రజల హక్కులను కాపాడటంలో ఎలాంటి రాజీ పడబోమని, అవసరమైతే ఉద్యమాలను ఉద్ధృతం చేసి బాధితులకు న్యాయం సాధించేవరకు వెనక్కి పోయేదే లేదని ఆయన హెచ్చరించారు.. ప్రభుత్వం చేసేది తక్కువ చెప్పేది ఎక్కువ అన్నట్లు వ్యవహరిస్తుందని ఆయన మండిపడ్డారు.ఉప కాలువలు పూర్తి చేసి సాగునీళ్లు అందేలా కృషి చేయాలి.దుబ్బాక నియోజకవర్గం లో ఉప కాలువలు నిర్మించి సాగునీళ్ల అందించాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి కి మరోసారి విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి ఉప కాలువల నిర్మాణంతో పాటు నియోజకవర్గం లోని పలు రోడ్ల నిర్మాణాలకు, అభివృద్ధి నిధుల కోసం లిఖిత పూర్వకంగా విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. అంతకు ముందు నియోజకవర్గం లోని 150మందికి రూ. 35లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సంగీత రవీందర్, బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# హరీష్ రావుకు ఆహ్వాన పత్రిక అందజేసిన రాజిరెడ్డి



**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం మార్చి 31** నూతన గృహ ప్రవేశానికి సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు గారికి ఆహ్వాన పత్రికను అందజేసిన చేగుంట మండల సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షుడు,బి.కొండాపూర్ సర్పంచ్ రంగయ్యగారి రామకృష్ణా రెడ్డి (రాజిరెడ్డి).... మాజీ మంత్రి సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు గారిని మర్యాదపూర్వకంగా కలిసి ఏప్రిల్ 05వ తేదీన జరిగే నూతన ప్రవేశానికి రావాలని ఆహ్వాన పత్రికను అందజేసిన చేగుంట మండల సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షుడు,బి.కొండాపూర్ సర్పంచ్ రంగయ్యగారి రామకృష్ణా రెడ్డి రాజిరెడ్డి,నర్సాపూర్ మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి,రణం శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ గా ఆర్డీవో కు బాధ్యతలు

**ప్రజావాణి మార్చ్:31 కామారెడ్డి జిల్లా ప్రతినిధి :** కామారెడ్డి మున్సిపల్ రాజకీయాలు రసవత్తరంగా సాగుతున్నాయి. నూతనంగా ఏర్పాటైన కౌన్సిల్ ఆగ్రహానికి గురైన కమిషనర్ రాజేందర్ రెడ్డి బడ్జెట్ సమావేశం జరిగిన శనివారమే సెలవుపై వెళ్లారు వచ్చేనెల 12వరకు కమిషనర్ సెలవుపై వెళ్లినట్టుగా తెలుస్తోంది. అయితే అప్పటివరకు కామారెడ్డి ఆర్డీఓ ఎన్ వై గిరికి కమిషనర్ గా బాధ్యతలు అప్పగించారు. దాంతో ఆయన సోమవారం సాయంత్రం కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించారు. కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ఆర్డీవోను మున్సిపల్ ఛైర్?పర్సన్? ఇప్ప ఉమారాణి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపా "కమిషనర్ సెలవుపై వెళ్లడంపై భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. నూతన పాలకవర్గం ఆయనను సరెండర్ చేయాలని బడ్జెట్ సమావేశం లో తీర్మానం చేయడంపై ఆయన అసహనానికి



గురైనట్లుగా తెలుస్తోంది. అందుకే ఆయన అదే రోజు సెలవు పెట్టి వెళ్లినట్లుగా ప్రచారం సాగుతోంది. అయితే ఏప్రిల్ 5న జనరల్ బాడీ సమావేశం జరగనున్న సందర్భంగా మరోసారి పాలకవర్గ సభ్యులు కమిషనర్?పై సరెండర్ తీర్మానం చేసే అవకాశాలు ఉన్నట్లుగా ప్రచారం సాగుతున్న నేపథ్యంలో కమిషనర్ సెలవుపై వెళ్లడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికే టీపీవో గిరిధర్ సెలవులో ఉండగా కమిషనర్ సూచన మేరకే బడ్జెట్ సమావేశం రోజు వచ్చి మధ్యాహ్నమే వెళ్లిపోయినట్లుగా తెలుస్తోంది. ఆరోజు టీపీవో సెలవులో ఉండి సమావేశానికి రాకపోయి ఉంటే ఆయనపై సరెండర్ తీర్మానం చేసేవారు కాదన్న టాక్ వినిపిస్తోంది. అయితే కమిషనర్ ఏప్రిల్ 12వరకు సెలవుపై వెళ్లడంతో తిరిగి వస్తారా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సరెండర్ చేసేవరకు చూడకుండా లాంగ్ లీవ్‌లో వెళ్లే అవకాశాలు ఉన్నట్టుగా ప్రచారం సాగుతోంది.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి...

**దుబ్బాక నియోజకవర్గం ప్రజావాణి మార్చి 31** దుబ్బాక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి గారు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య గారితో కలిసి సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మొత్తం 156 మంది లబ్ధిదారులకు సుమారు రూ.34 లక్షల విలువైన చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల అత్యవసర వైద్య అవసరాలకు సీఎం



రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందేలా కృషి చేస్తున్నామని చెప్పారు ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కట్టుబడి ఉందని, అవసరమైన వారికి సమయానికి ఆర్థిక సహాయం అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల ఫిర్యాదు పెట్టలు చట్ట విరుద్ధం

● టిపిసిసి ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి



**ప్రజావాణి మార్చ్:31** కామారెడ్డి జిల్లా ప్రతినిధికామారెడ్డి నియోజకవర్గంలో ప్రజ సమస్యల పరిష్కారం కోసం స్థానిక ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణా రెడ్డి ఏర్పాటు చేసిన ఫిర్యాదు పెట్టెలు చట్ట విరుద్ధమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ఈ విషయమై సోమవారం ఆయన కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ప్రజల ఓట్లతో ఎన్నికైన ఎమ్మెల్యేను నేరుగా కలవకుండా ఎమ్మెల్యేకు ప్రజలకు మధ్య దూరాన్ని పెంచడానికి ఫిర్యాదులను పెట్టెల ద్వారా సస్యలను సమర్పించేలా ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు.ఎమ్మెల్యేకు సమస్యలను నేరుగా తెలియజేయడం ప్రజాస్వామ్యంలో పౌరుల హక్కు అన్నారు. ఫిర్యాదుల పెట్టె వంటి మధ్యవర్తిత్వ వ్యవస్థను ప్రవేశ పెట్టడం ద్వారా పారదర్శకత, జవాబుదారీతనాన్ని, ప్రజల ప్రత్యక్ష భాగస్వామ్యాన్ని తగ్గిస్తుందన్నారు. అంతే కాకుండా ఫిర్యాదుల పెట్టెలు అధికారిక తపాలా పెట్టెలను పోలి ఉన్నాయని గుర్తు చేశారు. ఫిర్యాదుల పెట్టెల వ్యవస్థల చట్ట భద్రతలను పరిపాలన ఆమోదాలను పరిశీలించాలని, ప్రభుత్వ ఆస్తుల పై ఏర్పాటు చేసిన పెట్టెలను తక్షణమే తొలగించాలని కోరారు. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# శిథిలావస్థలో వేములవాడ రూరల్ తాసిల్దార్ కార్యాలయం

- గత కొన్ని సంవత్సరాలుగా హాస్టల్ భవనంలోనే నిర్వహణ.
- ప్రస్తుతం భవనం శిధిలావస్థకు చేరి పగుళ్ల తో దర్శనం.
- ప్రజల్లో ఆందోళన..నిర్మాణానికి చర్యలు ఎప్పుడు..?



**రాజన్న సిరిసిల్ల /ప్రజావాణి** వేములవాడ రూరల్ తాసిల్దార్ కార్యాలయం గత కొన్ని సంవత్సరాలుగా హాస్టల్ భవనంలోనే నిర్వహించబడుతున్న నేపథ్యంలో ఆ భవనం ప్రస్తుతం శిథిలావస్థకు చేరింది. గోడలు పగుళ్లతో ప్రమాదకరంగా మారడంతో కార్యాలయానికి వచ్చే ప్రజలు, అధికారులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.సమాచారం ప్రకారం, పాత హాస్టల్ భవనంలోనే తాత్కాలికంగా ప్రారంభమైన కార్యాలయం ఇప్పటికీ అక్కడే కొనసాగుతుండగా, కాలక్రమేణా భవనం బలహీనమైంది. పైకప్పు, గోడలలో పెద్ద పగుళ్లు ఏర్పడటం వల్ల ఎప్పుడైనా ప్రమాదం సంభవించే అవకాశముందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇలాంటి పరిస్థితుల్లో ఇతర ప్రాంతాల్లో కూడా శిథిలావస్థలో ఉన్న హాస్టల్ భవనాలు ప్రజలకు ప్రమాదంగా మారిన ఘటనలు నమోదయ్యాయి. దీంతో అధికారులు వెంటనే స్పందించి భద్రతా చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ప్రస్తుతం కార్యాలయ పనుల కోసం ప్రతిరోజూ వచ్చే ప్రజలు భయంతోనే సేవలు పొందాల్సిన పరిస్థితి నెలకొంది. అధికారులు తాత్కాలికంగా ప్రత్యామ్నాయ భవనానికి కార్యాలయాన్ని మార్చి, శాశ్వత భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.





### కొత్త భవనానికి ప్రతిపాదనలు పంపాం.

వేములవాడ రూరల్‌లో తాసిల్దార్ కార్యాలయం కొనసాగుతున్న హాస్టల్ భవనం శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారింది. నూతన భవనం నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు పై అధికారుల పరిశీలనకు పంపినట్లు తెలిపారు. త్వరలో చర్యలు తీసుకుంటామని చెప్పారు.

వేములవాడ రూరల్ తాసిల్దార్, అబూబాకర్

### శిథిలావస్థలో ఉన్న ప్రజలకు ఇబ్బంది గా మారింది

వేములవాడ రూరలో మండలం లో శిథిలవస్థలో ఉన్న తహసీల్దార్ కార్యాలయ భవనం ప్రజలకు, సిబ్బందికి ప్రమాదకరంగా మారింది. వెంటనే మరమ్మతులు చేపట్టడం లేదా కొత్త భవన నిర్మాణాన్ని పూర్తి చేయడం అత్యవసరం. ప్రజల భద్రత దృష్ట్యా అధికారులు త్వరితగతిన చర్యలు తీసుకోవాలి.

పిట్టల వెంకటేష్ కుమార్, నూకాలమర్రి

# పి వి కే ఎన్ డిగ్రీ కళాశాలలో పూర్వ విద్యార్థులచే కళాశాల అభివృద్ధి కమిటీ సమావేశం.

**మన ప్రజావాణి చిత్తూరు మార్చి 31 :** చిత్తూరు జిల్లా కేంద్రంలోని పీ.వీ.కే.న్ డిగ్రీ కళాశాల చిత్తూరు నందు, పూర్వ విద్యార్థులు అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం పి.వి.కే.న్ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ జీవనజ్యోతి, అలాగే



పూర్వ విద్యార్థులు కలిసి డిగ్రీ కళాశాల అభివృద్ధి పై కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జీవనజ్యోతి అభివృద్ధి కమిటీ సమావేశంలో మాట్లాడుతూ డిగ్రీ కళాశాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి దశలో లేవని అధ్యాపకులు విద్యార్థులకు, అసౌకర్యంగా ఉందని సమావేశంలో పాల్గొన్న పెద్దలు కొరతగా ఉన్న అంశాలను గుర్తించి చేయూతనందించాలని ఆమె కోరారు. అనంతరం అభివృద్ధి కమిటీ సమావేశంలో పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ కళాశాలలో ప్రహరి గోడ, స్వీపర్లు, సీసీ కెమెరా ఫుటేజీ, టాయిలెట్, త్రాగునీరు, పలు అంశాలపై చర్చించి త్వరలో కలెక్టర్ దృష్టికి తెలియపరచి అసంపూర్తిగా ఉన్న వాటిని సౌకర్యవంతంగా పూర్తి దశలో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. అనంతరం పాల్గొన్న అందరిచే మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ నాగేంద్ర, రిటైర్డ్ వైస్ ప్రిన్సిపాల్ మీరా సాహెబ్, ఎం.వి శ్రీధర్ రెడ్డి, వేము కళాశాల చైర్మన్ చంద్రశేఖర్ నాయుడు, లైన్స్ క్లబ్ సీనియర్ మెం బర్ మిట్టా మహేంద్ర, వల్లేరు హరి నాయుడు, పార్థసారధి నాయుడు, విజయ్ కుమార్, ఎంపీ రామకృష్ణ, ఎడ్ల కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జుక్కల్ లో మహాదేవ్ బర్సీ జయంతి పండుగ సందర్భంగా కుస్తీ పోటీలు..

● ముందుగా కొబ్బరి కొట్టి కుస్తీ పోటీలను ప్రారంభించిన మాజీ ఎంపీపీ యశోద నిలపటేల్..

**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి...31:** కామారెడ్డి జిల్లా జుక్కల్ మండల కేంద్రంలో గల మహాదేవుడు బర్సీ పండుగ సందర్భంగా మహా పరమ శివుని ఆలయంలో సోమవారం రోజున మహాశివునికి ప్రత్యేక పూజలు నిర్వహించామని, అలాగే పెద్ద ఎత్తున కుస్తీ పట్టేందుకు మల్ల యోధులు తెలంగాణ సరిహద్దులో ఉన్న కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల నుండి మల్ల యోధులు కుస్తీ పట్టేందుకు తరలివచ్చారని, మాజీ మాజీ ఎంపీపీ యశోద నిలు పటేల్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఆనవాయితీగా వస్తున్న కుస్తీ పోటీలను అన్నారు.. అలాగే అన్నదాన కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించామని తెలిపారు.. మొదటి కుస్తీ 100 రూపాయల నుండి ప్రారంభించి చివరి కుస్తీ 5100 నగదు రూపంలో గెలుపొందిన వారికి బహుమతి అందజేశారు.. సందర్భంగా మాజీ ఎంపీపీ యశోద నిల్లు పటేల్ మాట్లాడడం జరిగింది.. అలాగే



కుస్తీ పోటీలో గెలుపు ఓటమిలు సహజమని అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు. మాజీ ఎంపీపీ భర్త నీళ్లు పటేల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయ గౌడ్,ఆలయ కమిటీ అధ్యక్షులు షణ్ముఖ్ పటేల్, తుకారం పటేల్, మాజీ సింగిల్ విండో చైర్మన్ శివానంద్, మాజీ ఎంపీపీ బసవంతరావు సెట్కార్, విట్టు



పటేల్, ముదిరాజ్ మండల అధ్యక్షులు భూమన్న, రాజు పటేల్, బాబు సార్, చంద్రకాంత్ సార్, గంగారం, హనుమాన్లు, తదితరులు గ్రామ పెద్దలు, యువకులు, ఆలయ కమిటీ సభ్యుల సహకారంతో ఘనంగా నిర్వహించారు..

# విధి నిర్వహణలో ప్రతిభ -- హెడ్ కానిస్టేబుల్ రాజగోపాల్ రెడ్డికి ప్రశంసాపత్రం



**బెజ్జంకి,మార్చి 31(ప్రజావాణి):** విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ రాజగోపాల్ రెడ్డి (రాజ 877)ను కరీంనగర్ పోలీస్ కమిషనర్ (సీపీ) గౌష్ ఆలం ప్రశంసించారు.ఈ సందర్భంగా ఆయనకు ప్రశంసాపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, తనపై ఉంచిన విశ్వాసానికి ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరింత నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు ఆయన సేవలను కొనియాడుతూ,ఈ గుర్తింపు మరింత ఉత్సాహాన్ని కలిగించాలని ఆకాంక్షించారు.

# యాసంగి ధాన్యం ప్రతి గింజ కొనుగోలు చేయాలి

**● జిల్లా కలెక్టర్ అంకిత్**

**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (మార్చి 31):** యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహిస్తూ రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ తో కలసి కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జ్‌లు, వ్యవసాయ, సహకార, డీఆర్‌డీఏ, తూనికలు–కొలతలు, రవాణా, మార్కెటింగ్ శాఖ అధికారులు, సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 1,87,309 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా ఉన్నదని, అందులో సన్న రకం 1,35,365 మెట్రిక్ టన్నులు, దొడ్డు రకం 51,944 మెట్రిక్ టన్నులు ఉన్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో 168 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, అవసరాన్ని బట్టి అదనపు కేంద్రాలు కూడా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం ధాన్యాన్ని ఏ, బి గ్రేడ్‌లుగా విభజించి మద్దతు ధరలు నిర్ణయించినట్లు తెలిపారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ. 2389, బి గ్రేడ్‌కు రూ. 2369 ధరలు నిర్ణయించగా, సన్న రకం వడ్లకు అదనంగా రూ. 500 బోనస్ ఇవ్వబడుతుందని వెల్లడించారు.ఈ సంవత్సరం ఉష్ణోగ్రతలు అధికంగా ఉండే అవకాశం ఉన్నందున కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు, హమాలీలు ఎండబారకుండా టెంట్లు, షెడ్ నెట్‌లు, చలువ పందిళ్లు ఏర్పాటు చేసి తగిన నీడ కల్పించాలని సూచించారు. తాగునీరు, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో రద్దీ నియంత్రణ కోసం క్రాప్ బుకింగ్ ఆధారంగా రైతులకు టోకెన్లు జారీ చేయాలని, అవసరమైన



ఏర్పాట్లపై చెక్‌లిస్ట్ జారీ చేసి, దాని ప్రకారం చర్యలు తీసుకొని ధృవీకరణ నివేదికలు సమర్పించాలని సూచించారు. సరిహద్దు రాష్ట్రాల నుండి అక్రమంగా ధాన్యం రాకుండా జిల్లాలో చెక్‌పోస్టుల ద్వారా పటిష్ట నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని అదే రోజు ఆన్‌లైన్ నమోదు చేసి రైస్ మిల్లులకు తరలించాలని, రవాణాలో జాప్యం జరగకుండా మిల్లర్లు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ధాన్యం విక్రయాలపై రైతులకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తే రైతులకు మెరుగైన ధర లభిస్తుందని, రైతులను సన్నద్ధం చేయాలని సూచించారు. తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే సంబంధిత సెంటర్ ఇన్‌చార్జ్‌లు, మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రైతులు ధాన్యం విక్రయానికి వచ్చినప్పుడు ఆధార్ కార్డు, బ్యాంక్ వివరాలు, పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్ వెంట తీసుకురావాలని సూచించారు. ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ నెంబర్‌కు వచ్చే ఓటీపీ ద్వారా రిజిస్ట్రేషన్ జరుగుతుందని తెలిపారు. గన్నీ సంచులు సరిపడా



నిల్వలో ఉంచి, ఆన్‌లైన్ నమోదు చేసిన రైతులకు మాత్రమే ఇవ్వాలని, వాటి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు, మాయిశ్చర్ మీటర్లు సిద్ధంగా ఉంచాలని, బ్యానర్ల ద్వారా మద్దతు ధరలు, నాణ్యతా ప్రమాణాలు, అధికారుల సంప్రదింపు వివరాలు స్పష్టంగా ప్రదర్శించాలని ఆదేశించారు. సన్న వడ్లు, దొడ్డు వడ్లకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు.ధాన్యం కొనుగోలు సమయంలో ఐరిస్ స్కానర్ ద్వారా మాత్రమే ప్రక్రియ పూర్తి అవుతుందని, డేటా ఎంట్రీ సమయంలో రైతు తప్పనిసరిగా హాజరుగా ఉండాలని తెలిపారు. తూకపు పరికరాలను తనిఖీ చేసి సీల్స్ వేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, కొత్తగూడెం ఆర్డీఓ మధు, పౌర సరఫరాల సంస్థ మేనేజర్ త్రినాథ్ బాబు, పౌర సరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, వ్యవసాయ అధికారి బాబురావు, తూనికలు–కొలతల అధికారి మనోహర్, మార్కెటింగ్ అధికారి నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# బోయకొండ గంగమ్మ దేవస్థానంలో బహిరంగ వేలం ద్వారా రూ. 97.97 లక్షల ఆదాయం

**మన ప్రజావాణి చౌడేపల్లి మర్చి 31**అన్నమయ్య జిల్లా, చౌడేపల్లి మండలంలోని దిగువపల్లి గ్రామంలో ఉన్న శ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానంలో మంగళవారం నిర్వహించిన బహిరంగ వేలం విజయవంతంగా ముగిసింది. 01-04-2026 నుండి 31-03-2027 వరకు 12 నెలల కాలపరిమితికి వివిధ హక్కుల కేటాయింపులు ఈ వేలం ద్వారా చేపట్టగా, దేవస్థానానికి మొత్తం రూ. 97,97,000/- ఆదాయం సమకూరింది.కొండపై పూల హారాలు, నిమ్మకాయ హారాలు, వడిబాల సామాగ్రి, చీరలు, జాకెట్ పీసులు విక్రయించుకునే హక్కును శ్రీ పి. రెడ్డెప్ప రూ. 32,70,000/-లకు దక్కించుకున్నారు.అదేవిధంగా కొండపై ఉన్న నాలుగు దుకాణాలలో పవిత్రదారాలు, బొమ్మలు, ఫోటోలు, కలకండ తదితర వస్తువుల విక్రయ హక్కులు కింది విధంగా కేటాయించబడ్డాయి:

షాప్ నెం.1 -- శ్రీ సి. రమణ రూ. 14,20,000/-
షాప్ నెం.2 -- శ్రీ ఈ. నవీన్ రూ. 14,10,000/-



షాప్ నెం.3 -- శ్రీ జి. రెడ్డెప్ప రూ. 14,19,000/-
షాప్ నెం.4 --శ్రీ పి. కదిరప్ప రూ. 14,40,000/-లకు పొందారు.

ఇక కొండ క్రింద తాత్కాలిక అంగళ్ళ నిర్వహణ హక్కును జె. హరిబాబు రూ. 1,33,000/-లకు పొందగా, షాపు రూముల పైన ఉన్న డార్మిటరీ హాళ్ళ నిర్వహణ హక్కును శ్రీ సి. కిరణ్



కుమార్ నాయుడు రూ. 7,05,000/-లకు సొంతం చేసుకున్నారు. ఈ కార్యక్రమం లో ఆలయ ఇ ఓ మరియు ఉప కమిషనర్ జె. ఏకంబరం, గ్రూప్ అఫ్ టెంపుల్ ఇన్స్పెక్టర్ శశి కుమార్, సూపర్ డెంట్ రమనాదం, ప్రధాన అర్చకులు గంగిరెడ్డి, ఆలయ సిబ్బంది పాలొగొన్నారు.ఈ బహిరంగ వేలం ద్వారా దేవస్థానానికి గణనీయమైన ఆదాయం సమకూరినందుకు ఆలయ అధికారులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# ఉచిత ఆర్టీసీ బస్ ప్రయాణ విజయోత్సవాలు...

**● మహిళలు ఆదా చేసిన ప్రయాణ ఖర్చులు రూ.10,012 కోట్లు.**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మార్చి 31**యాదాద్రి భువనగిరి జిల్లా మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్ ప్రయాణం విజయోత్సవాలు పురస్కరించుకొని మహిళలు ఆదా చేసిన ప్రయాణ ఖర్చు రూ.10,012 కోట్లు దాటిన సందర్భంగా జిల్లా కేంద్రంలోని భువనగిరి బస్ స్టాండ్ నందు మంగళవారం రోజు విజయోత్సవ సమావేశంను నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా స్తానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ. భాస్కరరావు,భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగెళ్ళపల్లి శ్రీవాణి , వైస్ చైర్మన్ పొతంశెట్టి మంజుల , జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ మహ్మద్ అవైస్ చిస్తీ , జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి టి. నాగిరెడ్డి , భువనగిరి ఆర్.డి.ఓ. కృష్ణారెడ్డిలు ముఖ్య అతిదులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ "మహిళల స్వేచ్ఛా ప్రయాణం తెలంగాణకు గర్వం" అని తెలియజేస్తూ ఉచిత బస్సు ప్రయాణం పథకమును వినియోగించుకున్న విధంగా ప్రభుత్వ ఆసుపత్రి మరియు ప్రభుత్వ పాఠశాలలో అందించే ఉచిత సేవలను కూడా ఉపయోగించు కోవాలని మహిళలను ఉద్దేశించి కోరారు. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మాట్లాడుతూ మహిళా సాధికారత లక్ష్యంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రతి మండలం మహిళా సమాఖ్య కు ఒక బస్సు కొనుగోలు చేయుటకు సెర్ఫ్ నుండి అనుమతులు వచ్చాయి , అట్టి బస్సులను ఆర్టీసీ





వారికి అద్దె ప్రాతి పదికన ఇవ్వగా నెలవారీ కిరాయి ప్రతి నెల రూ. 69500/- లు మండల మహిళా సమాఖ్య ఖాతా లో జమ చేయబడుతాయి , జిల్లా సమాఖ్య కార్యాలయం నిర్మాణం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో పూర్తీ కావచ్చింది , మహిళల కు యాదాద్రి భువనగిరి జిల్లా లో బ్యాంక్ ఋణాలు రూ. 611 కోట్లు లక్ష్యము కాగా రూ. 632కోట్లు లోన్ రూపేణా ఇప్పించగా 99 శాతము ఋణాలు మహిళలు సకాలంలో చెల్లిస్తున్నారని తెలిపారు. ఆర్.డి.ఓ. మాట్లాడుతూ మహిళలు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం వినియోగించుకునే విధానములో ప్రతి మహిళలు ప్రయాణము చేస్తే అయ్యే టికెట్ ఖర్చులను ఒక హుండీ లో జమ చేసి సంవత్సరము చివరలో వాటిని లెక్కించు కొని ఇతర అవసరాల నిమిత్తము పొదుపు చేయవలసినదిగా సూచించారు. ఈ సమావేశంలో ఇంచార్జీ మున్సిపల్ కమీషనర్ కొండల్ రావు , సి.ఎచ్ మురళీకృష్ణ డి.యం , ఆర్.టి.సి. యాదగిరిగుట్ట ,





మున్సిపల్ కౌన్సిలర్లు , జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు పల్లవి కార్యదర్శి , అలివేలు కోశాధికారి , కోట జంగారెడ్డి అడిషనల్ డి.ఆర్.డి.ఓ., అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 1 నుండి 3 నెలల రేషన్ బియ్యం పంపిణి...

- కార్డుదారులు ఏప్రిల్ మాసంలోనే బియ్యం తీసుకోవాలి.
- గోదాం పెట్రోల్ బంకు రైస్ మిల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మార్చి 31** ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏప్రిల్ , మే , జూన్ మూడు నెలల రేషన్ పంపిణీని ఏప్రిల్ 2026 లో అందజేస్తున్నట్లు కలెక్టరు (పౌరసరఫరాలు) వెంకా రెడ్డి తెలియజేశారు. కావున రేషన్ లబ్ధిదారులు రేషన్ షాపుల నుండి మూడు నెలల బియ్యం కోటాను ఏప్రిల్ 2026 మాసంలోనే పొందాలి. లబ్ధిదారులు అందుకు అనుగుణంగా సంచులు , రవాణా సౌకర్యం చూసు కోవలసినదిగా సూచించారు. జిల్లాలో ఉన్నటువంటి 2,50,789 రేషన్ కార్డులలోని 7,91,142 మంది యూనిట్లకుగాను 15,031.035 మెట్రిక్ టన్నుల బియ్యం కేటాయించినట్లు తెలిపారు. అనంతరం కలెక్టర్ వలిగొండ మండలంలోని గన్ని గోదాము , బఫర్ గోదాము , పెట్రోల్ బంకు , వాసవి రైస్ మిల్ లను ఆకస్మిక తనిఖీ చేశారు.



# బెజ్జంకి పీహెచ్‌సీలో ఉచిత వైద్య శిబిరం - ప్రజల నుంచి విశేష స్పందన



**బెజ్జంకి,మార్చి31(ప్రజావాణి):**సిద్ధిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో "ప్రజా పాలన--ప్రజా ప్రభుత్వం"100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరాన్ని బెజ్జంకి గ్రామ సర్పంచ్ బొల్లం శ్రీధర్ (పెద్దన్న) మరియు మండల వైద్యాధికారి డాక్టర్ మాధురి సంయుక్తంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ మాధురి మాట్లాడుతూ, ప్రముఖ వైద్య నిపుణుల ఆధ్వర్యంలో గైనకాలజీ, దంత, చర్మ, ఎముకల, జనరల్ ఫిజీషియన్, బీపీ, షుగర్ తదితర విభాగాల్లో ఉచిత వైద్య సేవలు అందించినట్లు తెలిపారు.మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తమ ఆరోగ్య సమస్యలను వైద్యులకువివరించుకొని,అవసరానికి అనుగుణంగా వైద్యులు ఉచితంగా మందులు అందజేశారు.ఈ వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన హెచ్ఎంటి గ్రామ సర్పంచ్ బొల్లం శ్రీధర్ మాట్లాడుతూ బెజ్జంకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదల పెన్నిధి పెద్దపల్లి మాతా-శిశు ఆసుపత్రి -- సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్‌కు ఘన సన్మానం

**ప్రజావాణి జిల్లా ప్రతినిధిపెద్దపల్లి, మార్చి 31:**పెద్దపల్లి ప్రభుత్వ మాతా-శిశు ఆసుపత్రి ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతూ, కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా వైద్య సేవలు అందిస్తూ ముందంజలో నిలుస్తోంది. ఈ క్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్



మరియు వారి వైద్య బృందాన్ని రాగినేడు గ్రామ సర్పంచ్ సోమకుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు.గ్రామీణ ప్రాంతాల నిరుపేదలకు అండగా నిలుస్తూ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో లక్షల రూపాయలు ఖర్చయ్యే హెర్నియా, గాల్ బ్లాడర్ స్టోన్స్ (పిత్తాశయ రాళ్లు) వంటి క్లిష్ట శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహిస్తూ ఈ ఆసుపత్రి జిల్లాలోనే నెంబర్ వన్‌గా గుర్తింపు పొందిందని తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ సోమకుమార్ మాట్లాడుతూ, డాక్టర్ శ్రీధర్ మరియు సర్జన్ సాయి ప్రసాద్ పేద ప్రజలకు దేవుళ్లవంటివారని కొనియాడారు.ఈ సన్మాన కార్యక్రమంలో రాగినేడు సర్పంచ్ సోమకుమార్, బ్రాహ్మణపల్లి ఉపసర్పంచ్ శేఖర్, కాంగ్రెస్ నాయకులు పరమేష్, గుమ్మడి విజయ్, సోమచంద్రయ్య, గ్రామస్తులు చింతపండు మల్లయ్యతో పాటు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.వైద్య సేవల్లో అంకితభావంతో సేవలందిస్తున్న డాక్టర్ శ్రీధర్ మరియు వారి బృందాన్ని శాలువాలు, పూలమాలలతో సత్కరించి, భవిష్యత్తులో కూడా ఇదే విధంగా సేవలు కొనసాగించాలని ఆకాంక్షించారు.

# మంచికట్ల వంశీని పరామర్శించిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి....



**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం మార్చి 31** చేగుంట మండల కేంద్రంలో పాలకవర్గం సభ్యుడు మంచి కట్ల వంశీ పరామర్శించిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో చేగుంట మాజీ జెడ్పిటిసి మూదం శ్రీనివాస్,చేగుంట మాజీ మండల సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షుడు మంచికట్ల శ్రీనివాస్,చేగుంట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నారాయణరెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీకాంత్, రాజేష్,డిష్ రాజు,మహమ్మద్ అలీ,సంపత్,సికిందర్,కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి....

**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం మార్చి 31**
దుబ్బాక నియోజకవర్గం చేగుంట మండల కేంద్రంలో నిర్వహించిన కళ్యాణ లక్ష్మి -- షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి --



షాదీ ముబారక్ పథకం పేద కుటుంబాలకు ఎంతో ఉపయోగకరమైందని తెలిపారు.ఒక ఇంట్లో అమ్మాయి పెళ్లి చేయడం అంటే ఎంతో ఖర్చుతో కూడుకున్న పని కావడంతో, గతంలో అనేక కుటుంబాలు అప్పులు చేసి తీవ్ర ఇబ్బందులు పడేవని గుర్తు చేశారు.ఈ పథకం ద్వారా అలాంటి ఆర్థిక భారాన్ని తగ్గించి, పేద కుటుంబాలకు భరోసా కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు. ప్రస్తుతం కూడా ఈ ప్రభుత్వం అదే విధంగా పథకాన్ని కొనసాగిస్తూ, మరింత మందికి లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకుంటోందన్నారు.అదేవిధంగా, గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకమని, కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లు పారిశుద్ధ్యం, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.గ్రామాల్లో ఉన్న ట్రాన్స్ఫార్మర్ సమస్యలు, విద్యుత్ కొరత వంటి అంశాలపై త్వరలోనే సమీక్ష సమావేశం నిర్వహించి పరిష్కారం చూపిస్తామని తెలిపారు.పార్టీలకు అతీతంగా గ్రామాభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు...

# గంజాయితో దొంగలను పట్టుకున్న కాశీబుగ్గ సీఐ వై. రామకృష్ణ

**● నిందితులను అరెస్టు చేసి కోర్టుకు తరలింపు ..**





**పలాస, ప్రజావాణి ప్రతినిధి:** ఒడిసా నుంచి ఇతర రాష్ట్రాలకు గంజాయి అక్రం రవాణా చేస్తున్న గంజాయి ముఠాను కాశీబుగ్గ సీఐ వై. రామకృష్ణ ఆధ్వర్యములో మాటు కాసి గంజాయి దొంగలను పట్టుకొన్నారు.8 కేజీల గంజాయి ను పట్టుకున్నారు.కాశీబుగ్గ రైల్వే స్టేషన్ ముందు సాయి బాబా దేవాలయము వద్ద గంజాయి దొంగలను పట్టుకుని అరెస్టు చేసి కోర్టుకు తరలింపు చేశారు.ఇందులో స్తానిక ఎస్ఐ నరసింహా మూర్తి ఉన్నారు .

బుధవారం,
ఏప్రిల్ 01, 2026
ప్రజావాణి



## ముగిసిన మహిళా దినోత్సవం మాసోత్సవ మంచి పాటల కార్యక్రమం.



**పలమనేరు మార్చి 31 ప్రజావాణి :** చిత్తూరు జిల్లాలోని పలమనేరు డిగ్రీ కళాశాల నందు మన సంస్కృతి కళా సంస్థ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ మంచి పాటల మాసోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. నెల రోజులపాటు నిర్వహించిన మాసోత్సవ మంచి పాటల కార్యక్రమం మంగళవారం ముగించడం జరిగింది. ఈ సందర్భంగా మన సంస్కృతి కళా సంస్థ ప్రధాన కార్యదర్శి,కలకట రెడ్డప్ప ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8న పురస్కరించుకొని మాసోత్సవ కార్యక్రమాన్ని మొదటగా మార్చి 1న శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం, ఆస్థాన మండపం నందు ప్రారంభించడం జరిగింది. మన సంస్కృతి కళా సంస్థ ప్రధాన కార్యదర్శి, జానపద కళాకారుడు కలకట రెడ్డప్ప ఆధ్వర్యంలో నిర్వహించిన మంచి పాటల కార్యక్రమాన్ని ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని మొత్తం 22 వేదికలలో నిర్వహించడం జరిగింది. అందులో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు శ్రీకాళహస్తి, నగరి,చిత్తూరు,పుత్తూరు, పాకాల, మదనపల్లి,పీలేరు, కుప్పం,సత్యవేడు,పలమనేరు, మరియు పలమనేరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల జూనియర్ కళాశాలలో, అలాగే మరి కొన్ని వేదికలలో మహిళ మాసోత్సవ మంచి పాటల కార్యక్రమం ద్వారా పలువురు మహిళలను ప్రోత్సహించి, పాటలతో చైతన్యపరిచి, మహిళల విలువలు, అమ్మ యొక్క గొప్పతనాన్ని, పాట రూపంలో వివరిస్తూ అలరింప చేయడం జరిగింది. అనంతరం వేదికలలో మహిళలను సన్మానించి అభినందించడం జరిగింది. అనంతరం కలకట రెడ్డెప్పను పలువురు మేధావులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, అధ్యాపకులు తదితరులు ఆయనను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రోత్సహించే సహకరించిన కళాశాల ప్రిన్సిపాల్ లు మరియు అధ్యాపకులు, మన సంస్కృతి కళా సంస్థ అధ్యక్షులు రంగాని సహదేవ నాయుడు, విశ్రాంత అధ్యాపకులు వల్లేరు హరినాయుడు, డాక్టర్ రామలక్ష్మమ్మ, ప్రముఖ రచయిత్రి ఎం.ఆర్. అరుణ కుమారి, లైన్స్ క్లబ్ సీనియర్ మెం బరు మిట్టామహేంద్ర,, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, శేషాద్రి, అనంత కుమార్, బాబురావు, మోహన్, నాగేంద్రరావు, సిద్ధారెడ్డి, తదితరులు పాల్గొనడం జరిగింది.

## రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలి.

- పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్





**పాల్వంచ/మన ప్రజావాణి (మార్చి 31):** పాల్వంచ డీఎస్పీ కార్యాలయంలోని పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అర్రైవ్ - అలైవ్ కార్యక్రమం లో భాగంగా, రోడ్డు ప్రమాదాల ను నియంత్రించ డానికి ప్రజలకు అవగాహన కల్పించ డానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన అర్రైవ్ - అలైవ్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజు ఆటో డ్రైవర్లు,లారీ డ్రైవర్లు, ప్రజా రవాణా, వస్తు రవాణా చేసే డ్రైవర్లు సుమారు 200కు పైగా డ్రైవర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ హెల్మెట్ వినియోగం, సీటు బెల్ట్ ప్రాధాన్యత, డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాల గురించి వివరించారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించడంలో స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే చాలావరకు రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని అన్నారు. రోడ్డుపై విధుల లో ట్రాఫిక్ పోలీసులు ఉన్నా, లేకపోయినా వాహనాలను నడిపేటప్పుడు నియమ, నిబంధనలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని కోరారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను గౌరవించి తమ ప్రాణ భద్రతతో పాటు, ఇతరుల భద్రతకు కూడా సహకరించాలని డీఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ర్యాష్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, రాంగ్ రూట్, సిగ్నల్ జంపింగ్, ఓవర్ లోడ్ వలన కలిగే ప్రమాదాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ సీఐ సతీష్, ఎస్సై తోట నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి..



**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా మార్చ్31:** పరిగి పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో సూపర్డెంట్ కె.వరలక్ష్మిదేవి పదవి విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులు,ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ,వరలక్ష్మిదేవి తమ సేవాకాలంలో నిబద్ధతతో పని చేసి ప్రజలకు మంచి సేవలు అందించారని కొనియాడారు. వారి సేవలు ఆదర్శప్రాయమని తెలిపారు. అనంతరం ఆమెకు శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## జ్యోతిబా పూలే సావిత్రి బాయి పూలే విగ్రహ నిర్మాణ పురోగతిని పరిశీలించిన విప్...

- ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మార్చి 31:** హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్ద ఐమాక్స్ థియేటర్ ఎదురుగా ఉన్న లేక్ వ్యూ పార్క్ ప్రాంగణంలో ఈనెల 11వ తేదీన రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్న మహాత్మా జ్యోతిబా పూలే , సావిత్రి బాయి పూలే విగ్రహ నిర్మాణ పనుల పురోగతిని ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఆయిలయ్య మంగళవారం రోజు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్ , కొండా సురేఖ లతో కలిసి పనుల నాణ్యత , వేగం మరియు ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా విప్ ఆయిలయ్య మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబా పూలే , సావిత్రి బాయి పూలే లాంటి మహనీయుల విగ్రహాలు సమాజానికి ప్రేరణగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.

# సమన్వయంతో అండర్ గ్రౌండ్ కేబుల్ పనులు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- బి.ఎస్.ఎన్.ఎల్ అండర్ గ్రౌండ్ కేబుల్ పై సంబంధిత అధికారులతో సమీక్ష.





**పెద్దపల్లి,మన సమగ్ర ప్రజావాణి మార్చి 31** పెద్దపల్లి జిల్లాలో బి.ఎస్.ఎన్.ఎల్ అండర్ గ్రౌండ్ కేబుల్ పనులు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్ లో బి.ఎస్.ఎన్.ఎల్ అండర్ గ్రౌండ్ కేబుల్ పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ తో కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ... రామగుండం పరిధిలో పలు చోట్ల డ్యామేజైన బి.ఎస్.ఎన్.ఎల్ అండర్ గ్రౌండ్ కేబుల్ మరో మారు వేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఆర్ అండ్ బీ,మిషన్ భగీరథ, ఎన్.పి.డి.సి.ఎల్, లోకల్ బాడీస్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పని చేయాలని కలెక్టర్ సూచించారు.నూతన విద్యుత్ పోల్స్,త్రాగు నీటి పైప్ లైన్,రోడ్ల నిర్మాణం,ఇతర అభివృద్ధి పనులు చేపట్టే సమయంలో ఆ ప్రాంతంలో వేసిన అండర్ గ్రౌండ్ డ్యామేజ్ కాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.సెల్ ఫోన్ నెట్ వర్క్ సజావుగా కొనసాగేందుకు వేసవి కాలంలో విద్యుత్ కోతలు ఉండకుండా చర్యలు తీసుకోవాలని, మెయింటెనెన్స్ పనుల నిమిత్తం కరెంట్ కోతలు విధించే అవసరం వస్తే బ్యాకప్ ముగిసే లోపు విద్యుత్ సరఫరా పునరుద్ధరణ జరిగేలా చూడాలని అన్నారు. సెల్ ఫోన్ సిగ్నల్, బి.ఎస్.ఎన్.ఎల్ అండర్ గ్రౌండ్ కేబుల్ సంబంధించి ప్రతి నెలా సంబంధిత శాఖ అధికారులు సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో డిఆర్డిఓ కాళిందిని,ఆర్ అండ్‌బిఈఈ.ఈ బావ్ సింగ్,సి సెక్షన్ సూపరింటెంట్ కుమారస్వామి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను విజయవంతం చేయాలి...

- రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలి.
- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మార్చి 31:** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ ఐ ఆర్ మ్యాపింగ్ ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేయడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. మంగళ వారం రోజు మినీ మీటింగ్ హాల్ లో ఎస్ఐఆర్ ప్రక్రియ పై జిల్లా కలెక్టర్ , రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి లతో పాటు గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియ ను పారదర్శకంగా ,ఖచ్చితంగా పూర్తిచేయడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితాలను వెంటనే సమర్పించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో బూత్ లెవెల్ అధికారులు మ్యాపింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు, రాజకీయ పార్టీల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. త్వరలో నిర్వహించబోవు ఎస్.ఐ.ఆర్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ గూర్చి కలెక్టర్ రాజకీయ పార్టీ ప్రతి నిధులకు వివరించారు. ఇందులో భాగంగా బూత్ లెవెల్ ఆఫీసర్లు , జిల్లాలోని వారి పరిధిలో గల బూత్ లలో ప్రతి ఇంటింటికి వస్తారని వారితో ఒక జత ఎన్యూ మరేటర్ ఫారంని తీసుకువచ్చి ప్రతి ఓటరు వివరాలు అడిగి తెలుసుకుని వాటిని తగు సమా చారంతో నింపి , ఒక ప్రతిని వారి వెంట తీసుకొని మరొక ప్రతిని ఓటరుకు అందజేస్తారన్నారు. ఈ సమావేశంలో ఎన్నికల విభాగం సూపరింటెండెట్ , వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మందసలో ఐటిడిఏ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలి

- మందస కు అనుకొని నాలుగు మండలాల గిరిజనులు ఉన్నారు
- ఇది వరకు ఉన్న ఐటిడిఏ ను ప్రాజెక్టును పునరుద్ధరించాలి
- గిరిజన శక్తి సంక్షేమ సంఘం, రైతు కూలీ సంఘం డిమాండ్.







**పలాస ప్రజావాణి ప్రతినిధి :** శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం లోని మందస మండలంలో అత్యంతగా జీవనము సాగిస్తున్న గిరిజనులు అవసరమైనా ఐటిడిఏ ప్రాజెక్ట ను మందస మండలం లో ఐటీడీఏ ఏర్పాటు చేయాలని ఇక్కడ గిరిజన శక్తి సంక్షేమ సంఘం అలాగే రైతు కూలీ సంఘం డిమాండ్ చేస్తున్నారు . ఈ మేరకు ఆయా గిరిజన ప్రాంతాల్లోని గిరిజనులు కోరుతున్న డిమాండ్ మందస లో ఐటీడీఏ ప్రాజెక్టు మంజూరు చేయాలనీ ఒక ప్రత్యేక కార్యక్రమం చేశారు.ఈ మేరకు ఆయా సంఘాలు నేతలు రెవిన్యూ కార్యాలయము ముందు నిరసన వ్యక్తం చేశారు.మందస పలాస కంచిలి ఇచ్ఛాపురం మండలం అధిక శాతం గిరిజన జనాభా తో పాటు ఆర్థికంగా విద్య వైద్య పరంగా వెనుక బడి ఉండటం వల్ల మందస మండలం లో ఐటీడీఏ కావాలని అన్ని మండలాలు ప్రజలు బలంగా చాలా కోరుకొంటు న్నాయి ఇప్పటివరకు అబివృద్ధి లేక పోవుట వల్తో అన్ని అభివృద్ధి చేసుకోవస్సు అనీ ప్రభుత్వం మీద చాలా నమ్మకం తో ఈ మండలాల ప్రజలు ఉన్నారు కావున ప్రభుత్వం అన్నివిధాలా సర్వే జరిపి ప్రజలకు సరైన న్యాయం చేకూర్చాలని గిరిజన శక్తి సంక్షేమ సంఘం నాయకులు రైతు కూలీ సంఘం నాయకులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి సేస్తున్నాయి. సంఘానాయకులు నరసింహారావు హరికృష్ణ బాలకృష్ణ తులసిరావు జగ్గారావు మాజీ సర్పంచ్ ఆంధ్రప్రదేశ్ రైతుకులీ సంఘ రాష్ట్ర నాయకులు కోనేరు రమేష్ మాధవరావు మోహనరావు దశరథ . తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల దశాబ్దాల దాహార్తిని తీర్చిన ఎమ్మెల్యే శిరీష దేవి

- సొంత నిధులతో తాగునీటి సౌకర్యం







**ప్రజావాణి ప్రతినిధి గుర్తేడు మార్చి 31:** పాలకులు మారినా, ఏళ్లు గడిచినా తీరని ఆ గిరిజన గ్రామం దాహార్తిని ఎమ్మెల్యే శిరీష దేవి తన ఉదారతతో తీర్చారు. గత 35 ఏళ్లుగా మంచినీటి కోసం అల్లాడుతున్న గిరిజనుల కష్టాలను చూసి చలించిన ఆమె, ప్రభుత్వం నుండి నిధుల కోసం వేచి చూడకుండా తన సొంత ఖర్చులతో శాశ్వత పరిష్కారం చూపారు.గుర్తేడు మండలం పాతకోట పంచాయతీ పరిధిలోని తుమ్మిసేలు గ్రామ గిరిజనులు దశాబ్దాలుగా తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఐటీడీఏ ఉన్నతాధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేకపోయింది. గ్రామానికి సమీపంలోని చెవిటికొండ వద్ద సుమారు 1900 మీటర్ల ఎత్తులో ఉన్న నీటి వనరు ఒక్కటే వారికి ఆధారం. అయితే, అంత ఎత్తు నుంచి నీటిని తెచ్చుకోవడం గిరిజనులకు గగనప్రాయంగా మారింది.

ఎమ్మెల్యే తక్షణమే స్పందించి

గ్రామస్తుల విన్నపాన్ని విన్న ఎమ్మెల్యే శిరీష దేవి,

గిరిజనుల కష్టమే నా కష్టం అని భావించి తక్షణమే స్పందించారు. సుమారు లక్ష రూపాయల సొంత నిధులను కేటాయించి, చెవిటికొండ నుండి గ్రావిటీ పైప్‌లైన్ ద్వారా గ్రామానికి నీటిని సరఫరా చేసే పనులను పూర్తి చేయించారు.

35 ఏళ్ల నిరీక్షణకు మూడు దశాబ్దాల పైగా సాగిన తాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం. చూపించారు

గ్రావిటీ పైప్‌లైన్: 1900 మీటర్ల ఎత్తు నుండి ప్రకృతి సిద్ధంగా నీరు అందేలా ఏర్పాట్లు చేశారని మా దాహార్తిని తీర్చారు. ఆమెకు తుమ్మిసేలు గిరిజనులమంతా రుణపడి ఉంటాం” అని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

## 40 లక్షలతో పాఠశాలలో అదనపు గదులు,సైన్స్ ల్యాబ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి..



**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,పరిగి మార్చ్ 31:** గండీడ్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ?40 లక్షల వ్యయంతో నిర్మించిన అదనపు తరగతి గదులు,సైన్స్ ల్యాబ్‌ను పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,ప్రజా ప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడం ద్వారా వారి విద్యాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.నూతనంగా నిర్మించిన గదులు,సైన్స్ ల్యాబ్ విద్యార్థులకి ప్రయోజనకరంగా ఉండి,వారికి ప్రయోగాత్మక విద్యలో సహాయపడతాయని పేర్కొన్నారు.విద్యార్థులు ఈ అభివృద్ధి పనులపై హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు.

# మున్సిపల్ 2026 - 2027 ఆర్థిక సంవత్సర 55.31 కోట్ల అంచనా సవరణ ఆమోదం

- ఎమ్మెల్యే తుడి మెగారెడ్డికి ఘన స్వాగతం పలికిన కమిషనర్ చైర్మన్ వైస్ చైర్మన్
- మున్సిపల్ సిబ్బంది పద్ధతులు మార్చుకొని నిబద్ధతతో పని చేయాలి ఎమ్మెల్యే

**మన సమగ్ర ప్రజావాణి వనపర్తి జిల్లా :**పురపాలికలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ. 55.31 కోట్ల సవరించిన వార్షిక అంచనా బడ్జెట్ ను ఆమోదించిన వనపర్తి మున్సిపల్ కౌన్సిల్ 2026-27 ఆర్థిక సంవత్సరంలో వనపర్తి పురపాలికలో రూ. 55.31 కోట్ల ఆదాయం సమకూరనున్నట్లు సవరించిన అంచనా బడ్జెట్ ను వనపర్తి పురపాలిక కౌన్సిల్ మంగళవారం ఆమోదం తెలిపింది ఇందులో మున్సిపాలిటీలో వివిధ మార్గాల ద్వారా వచ్చే ఆదాయంతో పాటు ప్లాన్, నాన్ ప్లాన్ గ్రాంట్స్ నిధులు ఉన్నాయి. మంగళవారం ఉదయం మున్సిపల్ కార్యాలయంలో వనపర్తి మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి అధ్యక్షతన జరిగిన 2026-27 వార్షిక బడ్జెట్ సమావేశానికి స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఎన్ ఖీమ్య నాయక్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు 2025-26 సవరించిన బడ్జెట్, ఇప్పటి వరకు అయిన ఖర్చులు, 2026-27 ఆర్థిక సంవత్సరంలో అంచనా బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు బడ్జెట్ వివరాలను సభ ముందు ఉంచారు 2025-26 ఆర్థిక సంవత్సరంలో సవరించిన అంచనా బడ్జెట్ 53.85 కోట్లు ఉండగా 2026-27 కు 55.31 కోట్లు గా అంచనా వేశారు. ఇందులో 10 శాతం నిధులు మొక్కలు నాటడం, వాటి సంరక్షణకు గ్రీన్ బడ్జెట్ గా కేటాయించినట్లు చూపించారు. 1/3 వంతు బడ్జెట్ ను పురపాలక సంఘం లోని వెనుకబడిన ప్రాంతాలు, అభివృద్ధి చెందని ప్రాంతాలు, మైనారిటీ, బలహీన వర్గాలు నివసించే ప్రాంతాలు, మురికి వాడల అభివృద్ధికి వాడనున్నట్లు పేర్కొన్నారు. గత సంవత్సరం సవరించిన బడ్జెట్ అంచనాలలో 36.46 కోట్ల రూపాయలు ఆదాయంగా సమకూర్చుకోగా అందులో నుంచి 28.03 కోట్లు వివిధ అభివృద్ధి పనులకు ఖర్చు చేసినట్లు తెలిపారు. 8.43 కోట్ల రూపాయలు ఈ ఆర్థిక సంవత్సరంలో ఓపెనింగ్ బ్యాలెన్స్ గా చూపించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక




శాసనసభ్యులు తుడి మేఘా రెడ్డి మాట్లాడుతూ వనపర్తి మున్సిపాలిటీ రాష్ట్రంలో చూస్తే చాలా వెనుకబడి ఉందని, మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రజలు ఎంతో నమ్మకంతో కౌన్సిల్ సభ్యులను గెలిపించారని, అందువల్ల ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు కలిసి కట్టుగా సమన్వయంతో పనిచేసి వనపర్తి మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని సూచించారు త్వరలోనే ప్రత్యేక మున్సిపల్ సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ లోగా మున్సిపల్ ఇంజనీరింగ్ శాఖకు సంబంధించిన సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది ఎంతమంది ఉన్నారు, వారు ఎక్కడెక్కడ విధులు నిర్వహిస్తున్నారు అనే వివరాలు సభ ముందు ఉంచాలన్నారు అమృత్ 2.0 పనుల ప్రస్తుత స్థితిగతులు ఏంటి, విద్యుత్ స్తంభాలు ఎన్ని ఉన్నాయి, వాటి ప్రస్తుత పరిస్థితి ఎలా ఉంది, ఎన్నింటికీ వీధి దీపాలు ఉన్నాయి, ఇంకా ఎన్ని కావాలి, సి.సి. కెమెరాల పరిస్థితి ఏంటి,



ఎన్ని పార్కులు ఉన్నాయి, వాటిలో ఉన్న మౌలిక సదుపాయాలు ఏంటి, మిషన్ భగీరథ పరిస్తితి ఏంటి అనే వివరాల పూర్తి నివేదిక సిద్ధం చేసుకొని ఇవ్వాలని ఆదేశించారు ఇప్పటి వరకు ఎన్ని టెండర్లు పిలిచారు, ఎన్ని పనులు నడుస్తున్నాయి, మున్సిపాలిటీకి మంజూరు చేయించిన 18.7 కోట్ల నిధులతో చేపట్టిన పనులు ఏమిటి, పట్టణంలో శ్మశాన వాటికల పరిస్తితి ఏంటి ఇంకా అవసరమైన స్థలం, శ్మశాన వాటికలో బర్నింగ్ మిషన్ ఏర్పాటు, డంపింగ్ యార్డులో యంత్రాల ఏర్పాటు వంటి అంశాలపై నివేదిక సిద్ధం చేసుకొని ఇవ్వాలని ఆదేశించారు. మున్సిపల్ సిబ్బంది తమ పనితీరును మార్చుకోవాలని, మున్సిపాలిటీ అభివృద్ధికి చిత్త శుద్ధితో పనిచేయాలి లేని పక్షంలో సెలవు పై వెళ్ళిపోవాలని హెచ్చరించారు రోడ్డు పైన చిరు వ్యాపారం చేసుకునే వారిని నచ్చచెప్పి సమీకృత మార్కెట్ కు పంపించాలని, ఇంతముందు ఉన్న దుకాణాల రేటును గణనీయంగా తగ్గించడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా వెనుకబడిన వార్డులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు నిధులు సమకూర్చుకుంటేనే అభివృద్ధి సాధించవచ్చని సూచించారు. పురపాలికలో ప్రాపర్టీ ట్యాక్స్ వంద శాతం వసూలు చేసేందుకు కృషి చేయాలని, ప్రస్తుత సంవత్సరం ప్రాపర్టీ ట్యాక్స్ లక్ష్యం 5.50 కోట్లు ఉంటే ఇప్పటి వరకు వసూలు చేయాల్సిన బకాయిలే 7 కోట్లు ఉన్నాయని గుర్తు చేశారు. నిధులు సమకూర్చుకుంటే కేంద్ర నిధులు రావడం కష్టమని తెలిపారు వనపర్తి మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రేషన్ బియ్యం రాక కష్టాలు

- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న రేషన్ డీలర్
- స్థానికులకు రేషన్ కోట కేటా యించి ఐదు ఊర్ల ప్రజలకు న్యాయం చేయండి




**మందమర్రి, (మన ప్రజావాణి ) మార్చి 31:**రేషన్ బియ్యం సరిగ్గా రాక కష్టాల పాలవుతున్నామని సారంగపల్లి, సంట్రోన్ పల్లె, శంకర్ పల్లె, దుబ్బ పల్లె, తుర్కపల్లి గ్రామ ప్రజల తరపున మందమర్రి తాహసిల్దార్ సతీష్ కుమార్ కి వినతి పత్రం అందించారు. వారు మాట్లాడుతూ ఐదు గ్రామాల ప్రజలు, ముఖ్యంగా రేషన్ బియ్యం పై జీవనం కొనసాగిస్తున్న ప్రజలు చాలా ఇబ్బందుల పాలు అవుతున్నారని, రేషన్ బియ్యం సరైన సమయంలో పోయక, రెండు మూడు రోజులు మాత్రమే పోస్తున్నారని, వారు ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారని, ఐదు గ్రామాల ప్రజలను చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, సరైన రీతిలో రేషన్ బియ్యం పోయక ఇబ్బందుల పాలవుతున్నామని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న రేషన్ డీలర్ పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని, స్థానికుడికి రేషన్ డీలర్ గా అప్పగించాలని, మా ఐదు గ్రామాల ప్రజలకు న్యాయం చేయాలని కోరుతూ మందమర్రి ఎమ్మార్వో సతీష్ కుమార్ కి వినతి పత్రం సమర్పించామని తెలియజేశారు. వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నీలయ్య, లింగయ్య, షబ్బీర్, ఎర్ర రాజు, యువజన నాయకుడు రాయబారపు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అప్రమత్తతతో దొంగతనాన్ని అడ్డుకున్న మహిళా కార్మికురాలు

- ఏరియా జిఎం ఎన్. రాధాకృష్ణ ప్రశంసలూ



**మందమర్రి ( మన ప్రజావాణి) మార్చి 31:**సింగరేణి సంస్థ ఆస్తులను కాపాడటంలో అత్యంత అప్రమత్తత, నిజాయితీ ప్రదర్శించిన కేకే ఓపెన్ కాస్ట్ బేస్ వర్క్‌షాప్ జనరల్ అసిస్టెంట్ ఎం. శ్రీలత ను మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ ప్రత్యేకంగా అభినందించారు. మందమర్రి ఏరియాలోని కేకే ఓపెన్ కాస్ట్ బేస్ వర్క్‌షాప్‌లో మొదటి షిఫ్ట్‌లో విధుల్లో ఉన్న ఎం. శ్రీలత, వర్క్‌షాప్‌లోని విలువైన సామాగ్రిని అదే గనిలో ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్న ఓ వ్యక్తి దొంగతనంగా తరలిస్తుండటం గమనించారు. ఏమాత్రం తడబడకుండా ఆమె సదరు వ్యక్తిని పట్టుకొని, వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. ఆమె సమయస్ఫూర్తి వల్ల సంస్థ ఆస్తి చోరీకి గురికాకుండా నివారించబడింది. శ్రీలత ప్రదర్శించిన ధైర్యాన్ని, బాధ్యతాయుత ప్రవర్తనను గుర్తించిన ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ మంగళవారం నాడు తన కార్యాలయంలో ఆమెకు "ప్రశంసా పత్రం" అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సంస్థ పట్ల అంకితభావంతో పనిచేసే ఇలాంటి కార్మికులు అందరికీ ఆదర్శమని కొనియాడారు. విధుల్లో అప్రమత్తంగా ఉండి సంస్థ ఆస్తులను కాపాడటంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రవి, పలువురు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మృగశిర నక్షత్రం సందర్భంగా పద్మావతి దేవికి నవకలశ పంచామృతాభిషేకం

- అంగరంగ వైభవంగా స్వర్ణగిరిషుడి నిత్య కళ్యాణోత్సవం.
- వైభవంగా శ్రీవారి తిరువీధి ఉత్సవం.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మార్చి 31**కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతఃకాలంలో సుప్రభాత సేవను నిర్వహించడం జరిగింది. అనంతరం భక్తులకు గోపృష్ఠ దర్శనం. 5:45 లకు బంగారు బావి నుండి సువర్ణ బింద తీర్థం. 6:00 లకు స్వామి వారికి పుష్పం మాదాలతో తోమాల సేవ. 7:00 లకు సహస్రనామార్చన. అనంతరం సుదర్శన నరసింహ హవనం. మంగళవారం రోజు మృగశిర నక్షత్రం పురస్కరించు కొని శ్రీ పద్మావతి అమ్మవారి కి నవ కలశ పంచామృత అభిషేకాన్ని



అర్చకులు ఘనంగా నిర్వహించారు. 10:30 లకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యుల దివ్య కరములచే స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణలో భాగంగా నేడు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 కు స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగు తున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నట్ల ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.





# ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు ఇద్దరికి గాయాలు

**మన ప్రజావాణి చౌడేపల్లి, మార్చి 31 :**చౌడేపల్లి మండల కేంద్రంలోని సంతగేటు వద్ద మంగళవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే, సింగిరిగుంటకు చెందిన భరత్ కుమార్ (23), అతని స్నేహితుడు శివ (23) గ్యాస్ సిలిండర్ తీసుకుని బజారు వీధి ద్వారా వస్తుండగా, గ్యాస్ ఆఫీస్ సమీపంలో ఎదురుగా కలికిరి వైపు వెళ్తున్న కారు (ఏపీ 39 కేకే 2916) ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ఉన్న ఇద్దరూ గాల్లోకి ఎగిరి పక్కకు పడిపోవడంతో గాయాలయ్యాయి. ఘటనను గమనించిన స్థానికులు వెంటనే స్పందించి కారు డ్రైవర్‌ను ప్రశ్నించగా, అతను నిర్లక్ష్యంగా స్పందించినట్లు సమాచారం. దీంతో ఆగ్రహించిన స్థానికులు డ్రైవర్‌పై దాడి చేసినట్టు తెలిసింది. వెంటనే సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని, గాయపడిన వారిని చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గురైన కారు, ద్విచక్ర వాహనాన్ని పోలీసులు స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మున్సిపల్ ఉద్యోగుల పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న

- మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ వైస్ చైర్మన్ జావిద్ కౌన్సిలర్లు
- మున్సిపల్ కమిషనర్ యండి ఆయాజ్

**జమ్మికుంట మార్చి 31 (ప్రజావాణి)**జమ్మికుంట మున్సిపల్ లో విధులు నిర్వహించి ఈరోజు పదవి విరమణ పొందుతున్న గాజుల ఎల్లయ్య,బూడిద సారయ్య,దొడ్డే మొగిలి,గుల్లి మొగిలి పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ గత కొంతకాలంగా జమ్మికుంట మున్సిపల్ కి అనేక సేవలందించి ఈరోజు పదవి విరమణ పొందుతున్న మీరు ఎప్పుడైనా మీకు గాని మీ కుటుంబ సభ్యులకి గాని ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని నేను మున్సిపల్ కుటుంబానికి చెందిన వాడనని మా తాత నుండి నేటివరకు మది మున్సిపల్ కుటుంబం అని గుర్తుచేశారు ఈ కార్యక్రమంలో కమిషనర్ యండి ఆయాజ్ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ కౌన్సిలర్స్







శీలం శ్రీనివాస్, పొనగంటి రాము మాచెర్ల రాజు,కోలుగురి సురేష్, కూతడి తిరుపతి, పొనగంటి విష్ణు, బత్తుల లక్ష్మణ్,దిడ్డి రాము, మంద రాజేష్, మైస రవి తదితరులు పాల్గొన్నారు..

# టిపిఎంపిఎల్ సీజన్-2 క్రికెట్ పోటీలు ప్రారంభం



**తంగళ్ళపల్లి ప్రజావాణి మార్చి 31**
తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా టిపిఎంపిఎల్ 2 క్రికెట్ పోటీలు నిర్వహిస్తు న్నారు. ఈ క్రికెట్ పోటీలను స్థానిక ప్రజా ప్రతినిధులు,నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..యువకు లు క్రీడలను ఉత్సాహంగా, ఉత్తేజంతో జరుపుకొని క్రీడలను ఆస్వాదించాలని, మంచిగా ఆడడానికి ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. క్రీడలు మానసిక,శారీరక ఉల్లాసాన్ని కలిగిస్తాయని,క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని, గెలుపోటములు,సహజమని యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్, సర్పంచ్ మోర లక్ష్మిరాజం, ఉప సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షుడు అసాని శ్రీకాంత్ రెడ్డి ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్,సిరిసిల్ల నియోజక యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు చుక్క రాజశేఖర్,జోగ్రిగాల భవన్,బాలసాని రాము,కడారి నవీన్ రెడ్డి,అలువలా ప్రేమ్,గుంటి అనిల్, క్రీడాకారులు,తదితరులు పాల్గొన్నారు..

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు

- రాయికల్ ఎస్సై సిహెచ్. సుధీర్ రావు



**రాయికల్:మార్చి31 (ప్రజావాణి):**మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని,వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించి సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని రాయికల్ ఎస్సై సిహెచ్.సుదీర్ రావు పేర్కొన్నారు. మంగళవారం రాయికల్ పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద డ్రంకెన్ డ్రైవ్ పై వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వలన ఇబ్బందులు ఎదురవుతున్నాయని,వాహన ప్రమాదాలు జరిగి వైద్యం ఖర్చులు అధిక భారంగా మారుతున్నాయని, విలువైన ప్రాణాలు పోతున్నాయని అందరు జాగ్రత్తగా వాహనాలు నడుపాలని సూచించారు. యువత మాదక ద్రవ్యాలకు మద్యం అలవాట్లకు దూరంగా ఉండాలని ఆయన అన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపే వాహనదారులు నిబంధనలు అతిక్రమిస్తే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది అర్జున్,సుమన్ కురుశం తిరుపతి,మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



# ఓటరు జాబితా ప్రత్యేక సవరణ పై అవగాహన సమావేశం

● మందమర్రి తాహసిల్దార్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో



**మందమర్రి ( మన ప్రజావాణి) మార్చి 31:**మందమర్రి మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం ప్రజాప్రతినిధులతో మందమర్రి తహసిల్దార్ సతీష్ కుమార్ సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (SIR)--2026 కార్యక్రమానికి సంబంధించి మండల తహసీల్దార్ సతీష్ కుమార్ సమావేశంలో వివరాలు తెలియజేశారు.మండలంలోని ప్రతి ఓటరు తమ ఓటరు గుర్తింపును తప్పనిసరిగా సరిచూసుకుని, బూత్ లెవల్ ఆఫీసర్ (BLO)కు ఎన్యూమరేటర్ ఫారంలో పూర్తి వివరాలతో సమర్పించాలని ఆయన సూచించారు. ఓటరు గుర్తింపు కార్డులో ఏవైనా పొరపాట్లు ఉన్నట్లయితే వాటిని సరిచేసుకోవాలని తెలిపారు.బూత్ స్థాయిలో సహాయకులుగా పని చేయడానికి బూత్ లెవల్ ఏజెంట్లు (బీూూ)ను నియమిస్తారని, వారి సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో ప్రతి ఓటరు పాల్గొని సహకరించాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ సంతోష్‌తో పాటు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందిన పోలీస్, హోంగార్డ్ అధికారులను సన్మానించిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలువలతో ఘనం గా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలందించారారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భం గా అభినందించారు.పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ నర్సయ్య, ఆర్ఐ కామరాజు, సురేష్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, హోంగార్డు అధ్యక్షులు బంకా శ్రీను, కంపెనీ కామాండర్ ఇ.వెంకటేశ్వర్లు, డి రమేష్ , డి రవి , సిహెచ్ నాగరాజు, నాగరాజు పాల్గొన్నారు.

# ఎల్ ఓ సి మంజూరు చేయించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు.

● చికిత్స కోసం మూడు లక్షల ఎల్ఓసి అందజేత.



తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్లశ్రీధర్ బాబు సిఎంఆర్ఎఫ్ ద్వారా మంతని మండలంలోని దుబ్బ పల్లి గ్రామానికి చెందిన అ రి పెల్లి ప్రసాద్ కు మూడు లక్షల ఎల్ఓసి మంజూరు చేసి ఇప్పించారు అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా సహాయం కోసం దుద్దిల్ల శ్రీధర్ బాబుకు తెలుపగా వెంటనే సీఎంఆర్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం హైదరాబాదులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో అందజేయడం జరిగింది.

# పంట మార్పిడి పై అవగాహన సదస్సు



**తంగళ్ళపల్లి ప్రజావాణి మార్చి 31** తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, సిరిసిల్ల ఆధ్వర్యంలో జిల్లెల్ల గ్రామంలో పంట మార్పిడి పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కో ఆర్డినేటర్ డాక్టర్ ఆర్. సాయికుమార్ మాట్లాడుతూ.. రైతులు వరికి బదులుగా ప్రత్యమ్నయ పంటలైన మొక్కజొన్న, పొద్దు తిరుగుడు, నువ్వులు, కంది, వంటి పంటలు వేసుకోవాలని సూచించారు. రైతులు పంట మార్పిడి చేయడం ద్వారా వైవిద్యం పెంపోందిస్తూ అధిక దిగుబడులను సాధించవచ్చని వ్యవసాయ కళాశాల, జిల్లెల్ల ప్రొఫసర్ డాక్టర్ మధుకర్ రావు తెలిపారు. అదేవిధంగా పంటల మార్పిడి వేయడంలో ఎటువంటి సమస్యలను ఎదుర్కొంటున్నారని శాస్త్రవెత్తలు రైతుల నుండి సమాచారం సేకరించారు. మండల వ్యవసాయ అధికారి సంజీవ్ కుమార్ మాట్లాడుతూ..వరికి బదులుగా ఆయిల్ పామ్ సాగు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి గౌతమి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీనివాస్,రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# పులవేన కొమురయ్య పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన

● మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్





**జమ్మికుంట మార్చి 31 (ప్రజావాణి):**జమ్మికుంట పట్టణంలోని 10వ వార్డులో పులవేని పోచమల్లు పెద్ద అన్న పులవేన కొమురయ్య అనారోగ్యంతో మృతిచెందగా వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కొమురయ్య ఆత్మకు శాంతి చేకూరాలని తెలిపారు ఈ కార్యక్రమంలో10 వ వార్డు కౌన్సిలర్ తూర్పాటి చందన శంకర్ పోచయ్య,పోచమల్లు చందు, రాజు, శ్రీధర్, లల్లు తదితరులు పాల్గొన్నారు.

# “పలాస ‘లో గ్యాస్ అందక అవస్థలు పడుతున్న ప్రజలు..

■ ఏజెన్సీలు తీరుకు పాలక పక్షము అండ ఉందా?
■ చెప్పిన నిబందనలు ఆచరణలో అమలు కావడము లేదంటున్న గ్యాస్ కస్టమర్లూ
■ వినియోగదారులు ఇబ్బందులు అదికార పార్టీ నేతలు మౌనంగా ఉన్నారే ఎందుకు?
■ 45రోజులకు గ్యాస్
■ బుకింగ్ చేసిన అందని గ్యాస్
■ అయోమయం లో గ్యాస్ వినియోగదారులు..
■ నల్ల బజారులో ఇంటి గ్యాస్ సిలిండర్లలు...







**పలాస ప్రజావాణి ప్రతినిధి :**యుద్ధము భూషి చూపించి పలాస ఉద్దానం గ్యాస్ వినియోగదారులకు అన్యాయం జరుగుతుందని పలువురు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. అమెరికా ఇజ్రాయిల్ కలసి ఇరాన్ పై యుద్ధము వలన గ్యాస్ సరఫరా చేసే అవకాశం లేదని కుంటి షాకులతో తప్పించుకుంటున్న గ్యాస్ ఏజెన్సీలు అలాగే వారికి అండగా ఉంటున్న పాలక పక్షము ఎందుకు మౌనంగా ఉంటుంది అనే చర్చ జరుగుతుంది. ఇటీవల ఇక్కడ గ్యాస్ ఏజెన్సీలు తప్పుడు విధానాలు తో అర్హులు అయినా గ్యాస్ వినియోగదారులు కు చుక్కలు చూపిస్తున్నారు. ఇటీవల వజ్రపు కొత్తూరు మండలం లోని ఓ గ్రామానికి భారత్ గ్యాస్ ఏజెన్సీ ఆదేశాలు మేరకు మూడు ఆటోలు నిండా గ్యాస్ సిలిండర్ బ్లాక్ లో అమ్మారు..అదికూడా గ్యాస్ గోడౌన్ పక్కనే ఇదంతా సాగింది..అలాగే మరో ఏజెన్సీ నిర్వాహకులు కూడా గ్యాస్ సిలిండర్ బ్లాక్ లో అమ్మకాలు చేస్తున్నారు అని వినియోదారులు చెబుతున్నాయి. ఏది ఏమైనా చెప్పే నిబంధనలు చేసే విధానం లో వినియోగదారులు నలిగి పోతున్నారు.ఇప్పటికైన నిబంధనలు ప్రకారము గ్యాస్ సిలిండర్ బుక్ చేసుకునే వారికి అందేలా చూడాలని ఇక్కడ గ్యాస్ వినియోగదారులు కోరుతున్నారు..

# పురాతన శివాలయంపై వివాదం రగులుతోంది ఎండోమెంట్స్ ఆధ్వర్యంలో పారదర్శక కమిటీ కోరుతూ

■ సామాజిక కార్యకర్త పింగిళి రాకేష్ తీవ్రంగా డిమాండ్ చేశారు
■ ఎండోమెంట్స్ శాఖ అధికారులు జోక్యం చేసుకుని ప్రస్తుత కమిటీని రద్దు చేయాలని డిమాండ్
■ నిర్వహణపై మరోసారి వివాదం చెలరేగింది ఆలయాన్ని పూర్తిస్థాయిలో ఎండోమెంట్స్ శాఖ ఆధీనంలో
■ గ్రామ ప్రజల సమక్షంలో నిబంధనలకు అనుగుణంగా కొత్త కమిటీని ఏర్పాటు చెయ్యాలి









**జమ్మికుంట, మార్చి 31 ( ప్రజావాణి):**కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలోని పురాతన శివాలయ నిర్వహణపై మరోసారి వివాదం చెలరేగింది ఆలయాన్ని పూర్తిస్థాయిలో ఎండోమెంట్స్ శాఖ ఆధీనంలో కొనసాగిస్తూ, గ్రామ ప్రజల సమక్షంలో పారదర్శకంగా కొత్త కమిటీని ఏర్పాటు చేయాలని కోరుతూ గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త పింగిళి రాకేష్ తీవ్రంగా డిమాండ్ చేశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను కోరపల్లి గ్రామానికి చెందినవాడినని, గతంలో గ్రామ శివాలయంలో జరుగుతున్న అక్రమాలు, నిర్లక్ష్యం, ధూపదీప నైవేద్యాల లోపాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ 2017 అక్టోబర్ నెలలో 26 రోజులపాటు నిరాహార దీక్ష చేపట్టినట్లు తెలిపారు. ఆ దీక్షకు గ్రామస్థులు భక్తులు, సామాజిక సంస్థలు పెద్దఎత్తున మద్దతు తెలిపినట్లు గుర్తుచేశారుతన దీక్ష ఫలితంగా ప్రభుత్వం స్పందించి, సంబంధిత అధికారులతో చర్చలు జరిపి 01-06-2022న దేవాదాయ శాఖ (ఎండోమెంట్స్) ఆధీనంలోకి శివాలయాన్ని తీసుకున్నట్లు వివరించారు. అప్పటి నుండి ఆలయానికి సంబంధించిన ధూపదీప నైవేద్యాలు క్రమబద్ధంగా నిర్వహించబడుతున్నాయని, అర్చకులకు ప్రభుత్వం ద్వారా జీతాలు కూడా అందుతున్నాయని తెలిపారు. అలాగే ఆలయానికి సంబంధించిన మాన్యం భూములు (సర్వే నంబర్లు 32, 19, 33, 37)పై కూడా ప్రభుత్వ పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకున్నట్లు చెప్పారుఅయితే ప్రస్తుతం పరిస్థితులు మళ్లీ పాత స్థితికి చేరుకుంటున్నాయనే ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచ్ కందికట్ల మధు పాలకవర్గం 27-03-2026న గ్రామ ప్రజలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, ఎండోమెంట్స్ నిబంధనలు పాటించకుండా తమకు అనుకూలంగా ఉన్న వ్యక్తులతో ఆలయ కమిటీని ఏర్పాటు చేసినట్లు ఆరోపించారు ఆ కమిటీలో గ్రామ పంచాయితీ సభ్యులు, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు ముఖ్య పదవుల్లో ఉండటం వల్ల ఆలయ నిర్వహణలో రాజకీయ జోక్యం పెరిగే ప్రమాదం ఉందని పేర్కొన్నారుఇంకా ఇటీవల శ్రీరామనవమి సందర్భంగా ఆలయంలో నిర్వహించిన శ్రీరామ కళ్యాణోత్సవంలో దేవాదాయ శాఖకు చెందిన అర్చకులను పక్కనపెట్టి, ఇతరులను తీసుకువచ్చి కార్యక్రమం నిర్వహించడం కూడా నిబంధనలకు విరుద్ధమని ఆయన విమర్శించారు. ఇది భక్తుల మనోభావాలను దెబ్బతీసే చర్యగా అభివర్ణించారుఅలాగే ఆలయానికి సంబంధించిన ఆదాయం, ఖర్చుల విషయంలో పారదర్శకత లేకపోవడం మాన్యం భూముల వినియోగంపై సరైన సమాచారం ప్రజలకు ఇవ్వకపోవడం వంటి అంశాలపై కూడా రాకేష్ ప్రశ్నలు లేవనెత్తారు ఆలయ అభివృద్ధి పేరుతో కొందరు వ్యక్తులు స్వార్థ ప్రయోజనాలకు పాల్పడుతున్నారనే అనుమానం వ్యక్తం చేశారుఈ నేపథ్యంలో వెంటనే ఎండోమెంట్స్ శాఖ అధికారులు జోక్యం చేసుకుని ప్రస్తుత కమిటీని రద్దు చేసి, గ్రామ ప్రజల సమక్షంలో నిబంధనలకు అనుగుణంగా కొత్త కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆలయానికి సంబంధించిన అన్ని వ్యవహారాలు దేవాదాయ శాఖ పర్యవేక్షణలో పారదర్శకంగా నిర్వహించాలని కోరారుఅలాగే గ్రామ సర్పంచ్ పాలకవర్గం తీసుకున్న నిర్ణయాలపై విచారణ జరిపి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారుఇదిలా ఉండగా గ్రామంలోని పలువురు భక్తులు కూడా ఆలయ నిర్వహణలో పారదర్శకత అవసరమని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ఆలయం ఆధ్యాత్మిక కేంద్రంగా ఉండాల్సింది పోయి వివాదాలకు కేంద్రంగా మారడం దురదృష్టకరమని పేర్కొంటున్నారుగ్రామ ప్రజల విజ్ఞప్తిఆలయ పవిత్రతను కాపాడుతూ, రాజకీయ జోక్యాన్ని దూరం చేసి, భక్తుల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరపల్లి గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# నకిలీ లెటర్ ప్యాడ్‌లతో అరాచకాలు ఇందిరమ్మ ఇళ్ల పేరుతో అక్రమ వసూళ్లు

■ కోరపల్లిలో కాంగ్రెస్ కార్యకర్త పింగిలి రాకేశ్ బాగోతం
■ అధికారుల తనిఖీ వేళ పరారీ..
■ పార్టీ నుండి బహిష్కరించాలని గ్రామస్థుల డిమాండ్





**జమ్మికుంట, మార్చి 31 (ప్రజావాణి):**జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ముసుగులో పింగిలి రాకేశ్ అనే వ్యక్తి సాగిస్తున్న అక్రమాలు ఇప్పుడు నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారాయి. తనను తాను తెలంగాణ ఫిషరీస్ రాష్ట్ర కార్యదర్శిగా చెప్పుకుంటూ నకిలీ లెటర్ ప్యాడ్‌లు సృష్టించి సామాన్య ప్రజలను మోసం చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయిప్రధాన నాయకులతో దిగిన ఫోటోలను సోషల్ మీడియాలో ప్రదర్శిస్తూ, తనకు ఉన్నత స్థాయి రాజకీయ పలుకుబడి ఉందని నమ్మిస్తూ రాకేశ్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయిస్తానని నమ్మబలికి, పేద ప్రజల నుండి భారీగా నగదు వసూలు చేస్తూ అవినీతికి పాల్పడుతున్నట్లు గ్రామస్థులు మండిపడుతున్నారు గతంలో కరీంనగర్ జిల్లా ప్రజావాణిలో రాకేశ్ సాగిస్తున్న అక్రమ వసూళ్లపై బాధితులు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన జిల్లా రాష్ట్ర స్థాయి అధికారులు విచారణ నిమిత్తం కోరపల్లి గ్రామ పంచాయతీని సందర్శించారు. ఇందిరమ్మ కమిటీలోని ఐదుగురు సభ్యులను విచారించగా నలుగురు సభ్యులు హాజరయ్యారు. అయితే అధికారుల ఎదుట తన బాగోతం బయటపడుతుందనే భయంతో నిందితుడు రాకేశ్ అక్కడి నుండి పరారయ్యాడుఅవినీతి పరుడైన రాకేశ్ వల్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెడ్డపేరు వస్తోందని, తక్షణమే అతడిని పార్టీ నుండి బహిష్కరించాలని గ్రామస్థులు మరియు స్థానిక కార్యకర్తలు పార్టీ అధిష్టానాన్ని కోరుతున్నారు. ఇలాంటి వ్యక్తుల వల్ల ప్రభుత్వ పథకాల పట్ల ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళ్తున్నాయని, కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# రోడ్డు భద్రతపై ప్రతి పౌరుడు అవగాహన కలిగి ఉండాలి

**● సీపీ సునీల్ దత్**

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** రోడ్డు భద్రత ప ప్రతి పౌరుడు అవగాహన కలిగి ఉండాలని తద్వారా ప్రమాదాలకు గురి కాకుండా సేఫ్ గా ఉండొచ్చని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు మంగళవారం స్థానిక మండల కేంద్రంలోని శ్రీకర ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన అరైవ్ అలైవ్ అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు ప్రమాదాలను, ప్రాణ నష్టాలను తగ్గించడమే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'ప్రజాపాలన – ప్రగతి' ప్రణాళికలో భాగంగా రహదారి భద్రతపై ప్రతి ఇంటికి సందేశం చేరాలని పిలుపునిచ్చారు.ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని,అతివేగం, సెల్‌ఫోన్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర అలవాట్లను మానుకోవాలని సూచించారు. ప్రమాద బాధితులను ఆదుకునే వారికి ప్రభుత్వం 'రహవీర్' పురస్కారంతో నగదు ప్రోత్సాహకాన్ని అందిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఖమ్మం సీపీ, ఏసిపి, ఎస్సై లను శాలువతో ఘనంగా సన్మానించారు ఇతర



అనంతరం రహదారిపై వేగ నియంత్రణ సూచిక బోర్డులను ఆయన స్వయంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏసీపి తిరుపతి రెడ్డి, ఎస్ఐ సంతోష్, ఎన్జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి, రచ్చ నరసింహారావు, ఇంటూరి అశోక్ అనాసాగరం, మోటాపురం బోదులబండ రాయగూడెం గ్రామ సర్పంచ్లు బొడ్డు రాంబాబు, ఏలూరి రామారావు, కట్టెకోల నాగార్జున, బోయిన వేణు, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు, ఆరెకట్ల గురవయ్య, సిపిఐ మండల కార్యదర్శి మారిశెట్టి




వేంకటేశ్వరరావు, నంబురి రామారావు, సర్పంచులు, ఆటో యూనియన్ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబును కలిసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సెగ్గం రాజేష్.



**మంతిని. మన ప్రజావాణి.** ఈరోజు హైదరాబాదులోని మినిస్టర్ క్వార్టర్స్ లో రాష్ట్ర ఐటీ పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును కలిసిన పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సేగ్గం రాజేష్ నా నియామకానికి సహకరించిన మంత్రి శ్రీధర్ బాబుకు పుష్పగుచ్చమిచ్చి కృతజ్ఞతలు తెలియజేశారు వారు తమపై పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అన్నారు పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి ముందుంటానని పార్టీని బలోపేతం చేయడానికి కష్టపడతానని సెగ్గం రాజేష్ అన్నారు

# హనుమాన్ దీక్షస్వాములకు అన్న ప్రసాదం వితరణ



**రాయికల్:మార్చి31 (ప్రజావాణి)** :రాయికల్ మండలం మైతాపూర్ గ్రామంలోని 41,21,11 రోజులు దీక్షలు చేపట్టిన హనుమాన్ స్వాములకు మంగళవారం పుట్ట రాంస్వామి ఆధ్వర్యంలో వారి తల్లిదండ్రులు పుట్ట దేవమ్మ-ఎల్లయ్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా అబ్బాయి హనుమాన్ దీక్ష చేపట్టిన నుండి మంచి అలవాట్లతో క్రమశిక్షణతో ఉంటున్నాడని, తమ గ్రామంలో హనుమాన్ దీక్షలు చేపట్టిన స్వాములందరికీ అన్న ప్రసాదం వితరణ చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ దీక్ష గురుస్వాములు మాదరి మల్లయ్య,అనుమల్ల సత్యనారాయణ,గాజెంగి రాజేందర్,మోతుకూరి రవితేజ,గంగుల మహేష్ పుట్ట గంగరాజం,పుట్ట రంజిత్,దాసరి కళ్యాణ్, మహేందర్,అరుణ్,8వ వార్డు సభ్యులు,యాదవ సంఘం అధ్యక్షులు బూస గంగమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగానికి 20% నిధులు కేటాయించాలి

**● డి టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. లింగారెడ్డి**

**జమ్మికుంట మార్చి 31 (ప్రజావాణి):** జమ్మికుంట మండల కేంద్రములోని బాలుర ఉన్నత పాఠశాలలో డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జమ్మికుంట జోన్ (జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండలాలు) శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ విద్యా కమీషన్ సిఫార్సులపై సెమినార్ జరిగిందిఈ సెమినార్కు ప్రధాన వక్తగా డి టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగారెడ్డి హాజరయ్యారు లింగారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ విద్యా కమిషన్ ఇచ్చిన సిఫార్సులలో కొన్ని విద్యారంగానికి మేలు కలిగించేవి ఉన్నప్పటికీ కొన్ని విద్యారంగానికి హాని కలిగించేవిగా ఉన్నాయని మరి కొన్ని స్పష్టమైన సూచనలను ఇవ్వలేదని అన్నారు. రాబోయే రిక్రూట్‌మెంట్లో టీచర్లను కేవలం ఐదు సంవత్సరాల కాల



పరిమితికి నియమాకం చేసుకొని తర్వాత పనితీరును బట్టి కొనసాగించడం వల్ల ఉద్యోగ భద్రత లేక స్వేచ్ఛాయుత వాతావరణంలో భోదించలేరని అన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్లకు పూర్తి నిధులు కేటాయించక పోతే విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారయి ప్రయివేటు విద్యకు పోత్సాహంగా మారుతుందని అలాగే అలాగే ప్రమోషన్లు ఇవ్వవద్దని సిఫారసు చేయడము అన్యాయమని అన్నారుబడ్జెట్లో విద్యకు 20% నిధులు కేటాయించాలని డిమాండ్ చేసారువచ్చిన నరహరి మాట్లాడుతూ ఉద్యోగుల పెండింగ్ బిల్లులు పెన్షనర్ల బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తారు ఈ కార్యక్రమానికి అధక్షునిగా ఎ శ్రీనివాస్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వా. చక్రధర్ జమ్మికుంట అధ్యక్షులు బి వేణుమాధవ్ ప్రధాన కార్యదర్శి కె సంపత్ ఇల్లందకుంట మండల అధ్యక్షులు ఎస్.సంపత్ ప్రధాన కార్యదర్శి సిహెచ్ వేణు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎమ్ సదానందం హుజురాబాద్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తిరుపతి రెడ్డి వెంకటస్వామి హరీష్ వేణుగోపాల్ రాజిరెడ్డి చంద్రశేఖర్ వెంకటేశ్వర్లులహరి కోమల లావణ్య తదితరులు పాల్గొన్నారు

# హనుమాన్ జయంతి శోభాయాత్ర మార్గాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ...

- ర్యాలీ రూట్ మ్యాప్ పరిశీలన..అధికారులకు కీలక ఆదేశాలు...
- శాంతియుత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని విజ్ఞప్తి...



**ప్రజావాణి మార్చ్:31 కామారెడ్డి జిల్లా ప్రతినిధి** కామారెడ్డిలో ఏప్రిల్ 2న నిర్వహించనున్న హనుమాన్ జయంతి శోభాయాత్రను పురస్కరిం చుకొని కామారెడ్డి పట్టణంలో చేపట్టాల్సిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ఐఏఎస్ మరియు జిల్లా ఎస్పీ ఎం.రాజేష్ చంద్ర, ఐపీఎస్ అధికారులు మంగళవారం స్వయంగా పరిశీలించారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లు, శోభాయాత్ర సాగే మార్గాలను కాలినడకన సందర్శించి భద్రతా చర్యలపై సమీక్ష నిర్వహించారు.రూట్ మ్యాప్ తనిఖీ: శోభాయాత్ర సాగే దారిలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ, బందోబస్తు ఏర్పాట్లపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.నిర్వాహకులతో సమావేశం: కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్‌లో ర్యాలీ ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.వేడుకలను క్రమశిక్షణతో, ఇతరులకు ఇబ్బంది కలగకుండా జరుపుకోవాలని సూచించారు.నిరంతర నిఘా: బందోబస్తులో భాగంగా పట్టణంలోని కీలక ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలు, సీసీటీవీల ద్వారా నిఘా ఉంచుతామని ఎస్పీ స్పష్టం చేశారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రత్యేక పోలీస్ బలగాలను మోహరిస్తున్నట్లు తెలిపారు. సహకరించాలని విజ్ఞప్తి: భక్తులు మరియు ఉత్సవ కమిటీ ప్రతినిధులు పోలీస్ శాఖకు సహకరించి, వేడుకలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని కలెక్టర్ మరియు ఎస్పీ కోరారు.ఈ తనిఖీ కార్యక్రమంలో కామారెడ్డి ఏఎస్పీ చైతన్య రెడ్డి, ఐపీఎస్, టౌన్ ఎస్.హెచ్.ఓ నరహరి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ మధుసూధన్ తో పాటు ఇతర శాఖల అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏప్రిల్ 2 నుంచి గ్రామసభలు పెద్ద ఎత్తున నిర్వహించాలి...

- అమలు కాబోతున్న కొత్త పథకాల గురించి వివరించాలి.
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన డిప్యూటీ సీఎం భట్టి.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మార్చి 31** ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు , జూన్ 2 నుంచి అమలు చేయబోతున్న కొత్త పథకాల గురించి వివరించాలి.ప్రజా పాలన –ప్రజా ప్రణాళిక (99 రోజుల కార్యాచరణ ప్రణాళిక) పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రజా పాలన –ప్రజా ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2 నుంచి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న గ్రామసభలను పెద్ద ఎత్తున నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం రోజు సాయంత్రం ఆయన ప్రజాభవన్ నుంచి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు , ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా తదితరులు పాల్గొన్నారు. గ్రామ సభలు నిర్వహించే క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఒకే తరహాలో నిర్వహించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్లను డిప్యూటీ సీఎం ఆదేశించారు. మొదట ముఖ్య మంత్రి సందేశం వినిపించి ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పెద్ద ఎత్తున చదివి వినిపించాలని సూచించారు. రైతు భరోసా లబ్ధిదారుల పేర్లు , 200 యూనిట్ల విచిత విద్యుత్తు , ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాను సాధ్యమైనంతవరకు గ్రామ సభలో చదివి వినిపించాలని ఆదేశించారు. ఇప్పటివరకు ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు , జూన్ 2 నుంచి అందరికీ



జీవిత బీమా అమలు చేయబోతున్న విషయాన్ని వివరించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం ఆ కార్యక్రమంలో భాగంగా మూడు రోజులపాటు గ్లాస్ పాలు , మూడు రోజులపాటు రాగి జావా అందిస్తున్న విషయాన్ని వివరించాలన్నారు. ఇంటర్ కళాశాలల విద్యార్థులకు కొత్తగా మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్న విషయం అందరికీ తెలిసేలా వివరించాలన్నారు. వీటిని వివరించే క్రమంలో సాంస్కృతిక శాఖ , పౌర సంబంధాల శాఖ సహాయ సహకారాలు తీసుకోవాలన్నారు. గ్రామపంచాయతీలకు పెద్ద ఎత్తున నిధులు విడుదల చేస్తున్నాం , గ్రామాల వారిగా విడుదలైన నిధుల వివరాలను అందుబాటులో పెట్టుకుని గ్రామసభ రోజు ఆ గ్రామానికి ఎంత చేరిందో ప్రకటించాలి అన్నారు.ప్రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతం అవుతున్న తీరును ఎప్పటికప్పుడు చీఫ్ సెక్రటరీ , ప్రణాళికా శాఖ జిల్లా కలెక్టర్ ల నుంచి సమాచారం సేకరిస్తారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకే పరిమితం కాదు మౌలిక సదుపాయాల అభివృద్ధి , సేవా రంగాన్ని అభివృద్ధి చేస్తూ ముందుకు పోతున్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. ఈ



వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి , అదనపు కలెక్టర్ భాస్కర్ రావు , రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూప్రజా పాలన –ప్రజా ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2 నుంచి రాష్ట్ర ప్రభుత్వం చేపడు తున్న గ్రామ , వార్డు సభలను పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగు తుందని తెలిపారు. ఇప్పటివరకు ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు చదివి వినిపించడం జరుగు తుందన్నారు. ప్రభుత్వ ఆదేశాలను తప్పనిసరిగా పాటిస్తూ , జిల్లాలోని అన్ని గ్రామాల్లో ప్రజాప్రతినిధులను , ప్రజలను భాగస్వామ్యం చేయడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలతో పాటుగా కొత్తగా అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకం , ఇంటర్ వరకు మధ్యాహ్న భోజన పథకం , పాఠశాల విద్యార్థులకు అల్పాహారం పథకం వంటి వాటి గురించి గ్రామ సభల్లో ప్రస్తావించాడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి , మున్సిపల్ కమీషనర్ లు పాల్గొన్నారు

# కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న శేరిలింగంపల్లి ఉద్యమ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్

- పవిత్ర తిరుమల క్షేత్రంలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు
- అనంతరం శ్రీవారి సేవలో పాల్గొన్న చిర్రా రవీందర్ యాదవ్
- చిర్రా రవీందర్ యాదవ్ కి తీర్థ ప్రసాదాలు అందజేసిన ఆలయ అధికారులు
- వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించాలి అని వేడుకున్న చిర్రా రవీందర్ యాదవ్
- శేరిలింగంపల్లిలోని అన్నీ డివిజన్ లల్లో గులాబీ జెండాను ఎగరవేస్తాము
- ఉద్యమ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ వెల్లడి

**శేరిలింగంపల్లి,మార్చి 31(మన సమగ్ర ప్రజావాణి):-** తిరుమల గిరిపై కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామివారిని శేరిలింగంపల్లి ఉద్యమ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ దర్శించుకున్నారు.స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పవిత్ర తిరుమల క్షేత్రంలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీవారి సేవలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా చిర్రా రవీందర్ యాదవ్ కి ఆలయ అధికారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.అనంతరం తిరుమల నుంచి చిర్రా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ,వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం సాదించాలి అని శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని వేడుకున్నట్లు వెల్లడించారు. అలాగే గ్రేటర్



హైదరాబాద్ లో జరగనున్న ఎన్నికల్లోను పార్టీ విజయం సాధించాలని కోరుకున్నట్లు తెలిపారు. శేరిలింగంపల్లిలోని అన్నీ డివిజన్ లల్లో గులాబీ జెండాను ఎగరవేస్తాము అని ఉద్యమ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.

# మూడు రోజుల పాటు భక్తిరసంలో మునిగిన కీసర గ్రామం

- పిండిదీపాలతో అమ్మవారికి విశేష ఆరాధన
- మహిళల భక్తిశ్రద్ధలే ఉత్సవాల ప్రధాన ఆకర్షణ
- తమిళ సంప్రదాయంతో తెలంగాణలో బోనాల తరహా వేడుకలు
- అమ్మవారి కటాక్షం కోసం భక్తుల మొక్కులు
- రాగిజావ నైవేద్యంతో ప్రత్యేక ఆకర్షణగా తిరువిలా
- ప్రాంతమంతా పండుగ వాతావరణం సంబరాల్లో ప్రజలు
- ధర్మ పరిరక్షణపై ప్రముఖుల పిలుపు
- భక్తి,సంప్రదాయం కలగలిపిన మావువిలక్ తిరువిలా

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,కీసర మండలం మార్చి 31,(మన సమగ్ర ప్రజావాణి):-** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,కీసర మండలంలోని కీసరగుట్ట అడవి ప్రాంతంలో కొలువైన కరుమరియమ్మన్ ఆలయం,అలాగే కీసర గ్రామంలోని స్నేహ కాలనీలోని కరుమరియమ్మన్ ఆలయాల్లో వార్షిక మావువిలక్ తిరువిలా ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి.మూడు రోజుల పాటు కొనసాగిన ఈ ఉత్సవాలతో మొత్తం ప్రాంతం పండుగ వాతావరణంలో కళకళలాడింది.ఈ ఉత్సవాలకు ఆర్ఎస్ఎస్ సాంగ్ ధర్మ ప్రచారక్షక్ తెలంగాణ రాష్ట్ర ప్రతినిధి గోవింద్ ముఖ్య అతిథిగా పాల్గొని, హిందూ ధర్మ విశిష్టత,సంస్కృతి



పరిరక్షణ అవసరంపై ప్రాసంగించారు.నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రముఖ నాయకులు కూడా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.వారికి ఉత్సవ నిర్వాహకులు పూలమాలలు, సాలువాలతో ఘన స్వాగతం పలికి సత్కరించారు.అనంతరం పూజారుల ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నారికేళ నైవేద్యాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అమ్మవారి కటాక్షంతో కీసర గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, ప్రతి ఇంట్లో శాంతి, సమృద్ధి నెలకొనాలని ఆకాంక్షించారు. ఉత్సవ నిర్వాహకులు మాట్లాడుతూ, తమిళనాడులో విస్తృతంగా జరుపుకునే మారియమ్మన్ మావువిలక్ తిరువిలా, తెలంగాణలో బోనాల పండుగల తరహాలోనే భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారని తెలిపారు. మారియమ్మన్ అంటే గ్రామదేవత (పోచమ్మ), మావువిలక్ అంటే పిండితో తయారు చేసే దీపం,తిరువిలా అంటే ఉత్సవం అని వివరించారు.ప్రతి సంవత్సరం పాల్గుణం లేదా చైత్రమాసంలో ఈ వేడుకలు నిర్వహించబడతాయని తెలిపారు. ముఖ్యంగా మహిళలు తయారు చేసే పిండిదీపాలు ఈ ఉత్సవానికి ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయి.భక్తులు ఈ దీపాలను అమ్మవారికి సమర్పిస్తూ తమ కోరికలను కోరుకుంటారు. అదేవిధంగా, చైత్రమాసంలో ఉండే ఎండల తీవ్రత నుంచి రక్షణ కలగాలని కోరుతూ కొంతమంది భక్తులు రాగి పిండితో తయారు చేసిన రాగిజావను అమ్మవారికి నైవేద్యంగా సమర్పించడం ఈ ఉత్సవానికి ప్రత్యేకతగా నిలుస్తుంది.ఉత్సవ ముఖ్య నిర్వాహకులు మాట్లాడుతూ,ఈ వేడుకలు ప్రతి సంవత్సరం మరింత భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.

## శబాష్ ఇందిరమ్మ ఇండ్ల పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించిన పంచాయతీ కార్యదర్శి అనురాధ..



**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి మార్చ్ 31**కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని లొంగన్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పూర్తిస్థాయిలో సర్వేను నిర్వహించిన పంచాయతీ కార్యదర్శి అనురాధకు శభాష్ అమ్మ అని ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు.. పూర్తిస్థాయిలో సర్వేలు చేసినందుకు శభాష్ అన్నారు.. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ..... విధులు సక్రమంగా నిర్వహిస్తూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి పంచాయతీ కావాల్సిన సౌకర్యాలను అందుబాటులో ఉంచుతున్నారని అన్నారు.. అన్నం పెట్టే డ్యూటీని సక్రమంగా చేసుకుంటున్నారని పంచాయతీ కార్యదర్శి అనురాధ మాట్లాడడం జరిగింది... ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, పంచాయతి కార్యదర్శి అనురాధతోపాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...

## నూతనంగా ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసి భూమి పూజ చేసిన రమణ..



**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి మార్చ్ 31** కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని బస్వాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో నాలుగవ వార్డ్ లో రెండు ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం కొరకు గ్రామ సర్పంచ్ వి. రమణ సురేష్ గొండ మరియు ఉప సర్పంచ్. బి. అనిల్ కుమార్. గ్రామ పంచాయతీ కార్యదర్శి. భారద్వాజ్. వార్డ్ సభ్యులు. ఎం. సంగ్రామ్. బీరుగొండ. నాగనాథ్. లబ్ధిదారులు. కంచరి. సుశీల. లాడెగం. లక్ష్మీబాయి. కలిసి ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేశారు... ఈ సందర్భంగా సర్పంచ్ రమణ మాట్లాడుతూ..... పదేళ్లలో ఒక ఇందిరమ్మ ఇల్లు కూడా నిర్మించలేరని కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలు అండగా ఉంటూ ఇందిరమ్మ ఇల్లు కట్టుకునేందుకు మందులు చేస్తున్నారని అన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం కానీ ఈ సందర్భంగా మాట్లాడడం జరిగింది... గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## తెలుగు వెలుగు సాహితి ఉగాది మహానంది జాతీయ పురస్కారం కందుకున్న గూడూరి శ్రీనివాస్ రెడ్డి

- బతుకమ్మ తల్లి గ్రంథకర్త గిన్నిస్ వరల్డ్ రికార్డు గ్రహీత డా రంగాల శాంతి కృష్ణ ఆచార్య సినీ హాస్యనటుడు ఆర్.ఎస్. నంద







**జమ్మికుంట మార్చి 31 (ప్రజావాణి):** కరీంనగర్. జిల్లాజమ్మికుంట మండలంలో నిపెద్దంపల్లి గ్రామానికి చెందిన గూడూరి శ్రీనివాస్ రెడ్డికి ఉగాది మహానంది జాతీయ పురస్కారం లభించింది. ప్రజాసేవ రంగంలో ఆయన చేస్తున్న సేవలను గుర్తించి తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ ఈ అవార్డును ప్రదానం చేసింది. ఆదివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఫిలిం భవన్‌లో జరిగిన ఉగాదిమహానంది పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమంలో గూడూరి శ్రీనివాస్ రెడ్డి కి ఈ అవార్డును అందజేశారు. బతుకమ్మ తల్లి గ్రంథకర్త గిన్నిస్ వరల్డ్ రికార్డు గ్రహీత డా రంగాల శాంతి కృష్ణ ఆచార్య సినీ హాస్యనటుడు ఆర్.ఎస్. నంద సహజనటి రాధిక బూట్ల రాజమల్లయ్య కాసుల కిరణ్ కుమార్ సంస్థ జాతీయ అధ్యక్షుడు పోలోజ్ రాజ్ కుమార్ చేతుల మీదుగా గూడూరి శ్రీనివాస్ రెడ్డికి పురస్కారం అందించారు పెద్దంపల్లి గ్రామపంచాయతీ కో-చైర్మన్ కమిటీ సభ్యుడు కాసుల కిరణ్ కుమార్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని అభినందనలు తెలిపారుఈ కార్యక్రమంలో సామాజిక సేవకులు కందారపు రాజేష్ చారి రాంపెల్లి జయప్రకాశ్ శ్రీరామోజు మహేంద్ర చారి సర్పంచ్ ఏగీత పద్మ కుమార్ కార్యదర్శి ప్రదీప్ కుమార్ జమ్మికుంట మాజీ ఎంపీపీ దొడ్డే మమత ప్రసాద్ వార్డు సభ్యులు మారే పెల్లి రాజేష్ కొత్త గణపతి రెడ్డి అఖిల మోహన్ రెడ్డి దొడ్డె రాజేంద్రప్రసాద్ పొద్దుటూరి మోహన్ రెడ్డి వీరెల్లి శ్రీమాన్ పైండ్ల మోహన్ రెడ్డి రాజు గ్రామ ప్రజలుతదితరులు పాల్గొన్నారు

## 38 ఏళ్ల నిష్కళంక సేవలు అభినందనీయం

- ఏఎస్ఐ చంద్రయ్య పదవీ విరమణ వేడుకలో
- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,ఐపీఎస్




**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,మార్చ్ 31:**ఉమెన్ పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తూ,పదవీ విరమణ పొందిన జి. చంద్రయ్య కి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై,చంద్రయ్య ని శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.సుదీర్ఘంగా 38 సంవత్సరాలకు పైగా పోలీస్ శాఖలో అంకితభావంతో సేవలు అందించిన చంద్రయ్య కృషి ఎంతో అభినందనీయమని కొనియాడారు. పోలీస్ విభాగంలో ఎలాంటి రిమార్క్ లేకుండా,క్రమశిక్షణతో సుదీర్ఘ కాలం విధులు నిర్వహించడం అనేది చాలా కఠినమైన విషయమని, అది కేవలం వృత్తి పట్ల నిబద్ధత ఉన్నవారికే సాధ్యమని ఆమె పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఆయన చూపిన చొరవను ఆదర్శంగా తీసుకోవాలని తోటి సిబ్బందికి సూచించారు. ఇకపై ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి పూర్తి ఆరోగ్యంతో,ప్రశాంతమైన జీవనం గడపాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఈ వీడ్కోలు వేడుకలో ఏఆర్ డీఎస్పీ వీరేష్, ఉమెన్ పిఎస్ ఇన్స్పెక్టర్ సరోజా,ఆర్ఐ శ్రీశైలం,జిల్లా పోలీస్ అసోసి

## కుల వివక్ష పాటిస్తే కఠిన చర్యలు తప్పవు...

- వీరవెళ్ళి లో పౌరహక్కుల దినోత్సవం.
- డిప్యూటీ తహశీల్దార్ కళ్యాణ్.
- డివిఎంసి సభ్యులు బర్రె సుదర్శన్

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి మార్చి 31** గ్రామాలలో కులం పేరుతో దూషించడం , వివక్ష చూపడం చట్టం దృష్టిలో నేరమని , వారిపై చట్టపరమైన చర్యలు తీసు కుంటామని భువనగిరి డిప్యూటీ తహశీల్దార్ కళ్యాణ్ , డివిఎంసి సభ్యులు బర్రె సుదర్శన్ లు అన్నారు. మంగళవారం రోజు భువనగిరి మండలం వీర వెల్లి గ్రామంలో ఎస్సీ కాలనీలో జరిగిన పౌర హక్కుల దినోత్సవం లో వారు పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో కొందరు కులాల పేరుతో వివక్ష చూపెడుతూ మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారన్నారు. భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 14 ప్రకారం కులం పేరుతో దూషించినా , కులం పేరుతో వివక్ష చూపిన వారిపై పోలీసులు కేసులు నమోదు చేస్తారని , జైలుశిక్ష , జరిమానా కూడా విధిస్తారని వారు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని శివాలయం , రామాలయం వద్ద



దళితులు వివక్ష ఎదుర్కొంటున్నారని తెలిసిందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూస్తామని హామీ ఇచ్చారు. గ్రామస్థులు గ్రామంలో జనావాసాల మధ్య ఉన్న సెల్ టవర్ తొలగించాలని కోరారు. భువనగిరి రూరల్ ఎస్సై-2 శివశంకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో యువత అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదన్నారు. వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. చట్టం



దృష్టిలో అందరూ సమానమే అని అన్నారు. ఈ పౌర హక్కుల దినోత్సవం లో బాలల హక్కుల సంఘం నాయకులు కొడారి వెంకటేష్ , రెవెన్యూ ఇన్స్పెక్టర్ బలరాం , హెచ్ డబ్ల్యు ఓ నాగసైదులు , ఎంపిహెచ్ఓ కవిత , మాజీ ఎంపిటిసి కంచి మల్లయ్య , జీపీఓ అనిల్ కుమార్ , ఏఎస్సై సుధాకర్ పంచాయతీ కార్యదర్శి , అంగన్వాడీ టీచర్లు , గ్రామ వార్డు సభ్యులు , రేపాక లక్ష్మయ్య , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉచిత బస్సు పథకం మహిళల ఆర్థిక సామాజిక భద్రతకు భరోసా జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**నల్లగొండ జిల్లా బ్యూరో (ప్రజావాణి) నల్లగొండ మార్చి 31** ఉచిత బస్సు పథకం మహిళల ఆర్థిక సామాజిక భద్రతకు స్వావలంబనకు భరోసా బలమైన అడుగు అని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు మంగళవారం నల్గొండ ఆర్టీసీ బస్టాండ్ లో మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత బస్సులో పదివేల కోట్ల ఆదా చేసిన సందర్భంగా ప్రయాణించిన మహిళలకు నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు జిల్లాలో మహిళల కు అమలు చేస్తున్న ఉచిత బస్సు పథకం వల్ల భారీ స్థాయిలో ఆర్థిక ఆదా జరిగిందని తెలిపారు 2023 డిసెంబర్లో ప్రారంభమైన ఈ పథకం ద్వారా 290 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేశారని మహిళలు విద్యార్థులు కలిసి సుమారు రూ 10 వేల కోట్ల మేర ఆదా చేసుకున్నారని తెలిపారు జిల్లా స్థాయిలోనే సుమారు రూ.340 కోట్ల వరకు ఆదా జరగడం విశేషమని అన్నారుఈ పథకం వల్ల మహిళలు తమ రోజువారీ ప్రయాణ ఖర్చులను ఆదా చేసుకుని ఆ డబ్బును కుటుంబ అవసరాలు విద్య ఆరోగ్యంపై వినియోగిస్తున్నారని కలెక్టర్ వివరించారు ఉచిత బస్సు సదుపాయం మహిళల ఆర్థిక భద్రతకు పునాది వేస్తోందని చెప్పారు ప్రభుత్వం మహిళల అభివృద్ధి కి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెలిపారు ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలకు వ్యాపార అవకాశాలు కల్పిస్తున్నామని బ్యాంకు రుణాల ద్వారా ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని అన్నారు అదే విధంగా ఉల్లాస్ కార్యక్రమం ద్వారా మహిళలకు విద్యా శిక్షణ అందించి పరీక్షలు నిర్వహించామని మహిళల్లో చదువు పట్ల చైతన్యం పెరుగుతుండటం ఆనందకరమని పేర్కొన్నారు ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్నామని మహిళా రైతులకు రైతు బీమా పింఛన్లు వంటి ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని చెప్పారు త్వరలో అమలు కానున్న ఇందిరమ్మ బీమా పథకాన్ని కూడా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు రేషన్ కార్డుల ద్వారా ప్రతి ఇంటికి



సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు జిల్లా మంత్రి చొరవతో ప్రజాప్రతినిధులందరూ కలిసి జిల్లా అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు బస్సుల్లో ప్రయాణించి సుమారు రూ.10 వేల కోట్ల ఆదా సాధించారని చెప్పారు ఈ పథకం వల్ల మహిళలు నెలకు సగటున రూ.5,000 వరకు ఆదా చేసుకుంటున్నారని తెలిపారు ఆర్టీసీ సదుపాయాల మెరుగుదల కోసం మంత్రి అవసరమైన ప్లాట ఫామ్‌లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని వెల్లడించారు అనంతరం మహాలక్ష్మి ఉచితబస్సులో ప్రతిరోజు ప్రయాణించే నలుగురు మహిళలను జిల్లా కలెక్టర్ సన్మానించారు ఈ సందర్భం గా ప్రయాణికురాలు కల్పన మాట్లాడుతూ ఉచిత బస్సు పథకం మహిళలకు ప్రభుత్వం ఇచ్చిన గొప్ప గౌరవమని అన్నారు గ్రామీణ ప్రాంతాల నుంచి ఆసుపత్రులు ఉద్యోగాలు చిన్న వ్యాపారాల కోసం ప్రయాణించే మహిళలకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉందని తెలిపారు బస్సు చార్జీల ఆదా కుటుంబ అవసరాలకు ఉప యోగపడుతుందనిఈ పథకం కుటుంబాభివృద్ధికి దోహదం చేస్తోం






దని పేర్కొన్నారు ఆర్టీసీ రీజనల్ మేనేజర్ జాన్ రెడ్డి జిల్లా గ్రామీ ణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి జిల్లా మహిళా సంక్షేమ అధికారి కృష్ణవేణి సిడిపిఓ హరిత మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్ డిపో మేనేజర్ రమణ హుస్సేన్ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి కార్పొరేటర్లు ప్రయాణికులు పాల్గొన్నారు

## గురుకులంలో విద్యార్థి మృతి పై ఆగ్రహం

- విద్యార్థుల ప్రాణాలతో రాజకీయం చేయొద్దు.
- గురుకులాలలో పర్యవేక్షణ కరువు.
- ప్రభుత్వం స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకొని న్యాయం చెయ్యాలి
- మీడియ సమావేశంలో ప్రభుత్వం పై మండిపడ్డ కంచర్ల రవి గౌడ్.

**రాజన్న సిరిసిల్ల /ప్రజావాణి :**రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గురుకులాల్లో పర్యవేక్షణ కరువైందని, విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం అదొద్దని మీడియా సమావేశంలో రాష్ట్ర నాయకుడు కంచర్ల రవి గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా




కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ... గురుకుల పాఠశాలలో విద్యార్థి మృతి ఘటనపై కంచర్ల రవి గౌడ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మంచిర్యాల జిల్లా చెన్నూర్ పట్టణంలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం అత్యంత దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు. గురుకుల పాఠశాలల్లో జరుగుతున్న ఘటనలు ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని, విద్యార్థుల భద్రత సంక్షేమంపై పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. పర్యవేక్షణ లోపం, వేధింపుల కారణంగానే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని తెలిపారు. ఘటనపై తక్షణమే సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయడంతో పాటు తగిన ఆర్థిక పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రూపొందించిన గురుకుల వ్యవస్థను బలహీనపరచే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. విద్యార్థుల ప్రాణాలతో రాజకీయాలు చేయడాన్ని ప్రజలు ఎప్పటికీ క్షమించరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆరెల్లి వినయ్ కుమార్, ఎండి అజ్జు, లింగంపల్లి రామ్ చరణ్, పవన్, జశ్విత్, ఈశ్వర్, కలీం తదితరులు పాల్గొన్నారు.

## నానో ఎరువులను రైతులు వాడే విధంగా ప్రోత్సహించాలి కలెక్టర్ బి .చంద్రశేఖర్

**నల్లగొండ జిల్లా బ్యూరో (ప్రజావాణి) నల్లగొండ మార్చి 31** నానో ఎరువుల ద్వారా సుస్థిర వ్యవసాయం వైపు రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ వ్యవసాయ అధికారులకు సూచించారు మంగళవారం ఆయన తిప్పర్తి మండలం దుప్పలపల్లి రైతు వేదికలో వ్యవసాయ అధికారులకుద్దేశించి నానో ఎరువుల వినియో గం ద్వారా సుస్థిర వ్యయవసాయాన్ని ప్రోత్సహించడంపై నిర్వహించిన సాంకేతిక ప్రదర్శన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు నానో యూరియా వినియో గంపై రైతులకు అవగాహన కల్పించాలని డ్రోన్ సాంకేతికత ద్వారా నానో యూరియా ను సమర్థవంతంగా ఉపయోగించి పంట దిగుబడులను పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు 2026 వానాకాలం సాగుకు రైతులను ముందునుండే సన్నద్ధం చేయాలన్నారు రైతులు సన్న రకం వరి పండించేలా రైతులను ప్రోత్సహించాలన్నారు వానకాలం సీజన్‌లో వ్యవసాయ యంత్రాల వినియోగాన్ని పెంచేందుకు ముందుగానే ప్రణాళిక రూపొందించాలని సూచించారు పంట మార్పిడి పద్ధతులను రైతులకు వివరించి వేరుశనగ పెసలు మినుములు వంటి పంటలను ప్రోత్సహించాలని చెప్పారు అదేవిధంగా రైతులను ఉద్యాన పంటల వైపు మళ్లించి స్వీట్ ఆరెంజ్ మలబార్ వంటి అధిక ఆదాయం ఇచ్చే పంటలను సాగు చేయించాలన్నారు రైతులు పత్తి సాగుపై దృష్టి పెట్టేలా చూడాలని నకిలీ పత్తి విత్తనాలు కొని మోసపోకుండా ఒరిజినల్ విత్తనాలు మాత్రమే రైతులకు అందేలా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కేసులు నమోదు చేసి రైతులకు ఇబ్బందికలగకుండా చూడాలన్నారు అలాగే జిల్లాకు కేటాయించిన సుమారు 10 వేల సాయిల్ హెల్త్ కార్డులు త్వరితగతిన రైతులకు అందజేయాలని భూమి ఆరోగ్యాన్ని మెరుగుపరచే చర్యలు తీసుకోవాలని సూచించారు రైతులు సాంప్రదాయ పద్ధతులతో పాటు ఆర్గానిక్ సాగు వైపు మళ్లి అధిక ఆదాయం పొందేలా వ్యవసాయ శాఖ అధికారులు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ జిల్లా ఉద్యాన శాఖ డిడి సుభాషిణి తిప్పర్తి మండల ఏఈ ఓ సన్నీ రాజ్ వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు










# కావ్య మారన్‌కు పోటీగా అనన్యా బిర్లా

ఐపీఎల్ లో ఇప్పుడు కొత్త చర్చ మొదలైంది. ప్రముఖ ప్లేయర్లతో పాటుగా ఫ్రాంచైజీ ఓనర్లు అంతకంటే ఎక్కువ క్రేజ్ సంపాదిస్తున్నారు. ఇప్పటి వరకు ఐపీఎల్ లో కావ్య మారన్ కు ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది. కావ్య మ్యాచ్ వేళ ఇచ్చే ఎక్స్ ప్రెషన్స్ ఫ్యాన్స్ ను ఆకట్టుకుంటాయి. ఇప్పుడు కావ్యకు పోటీగా ఆర్సీబీ సొంతం చేసుకున్న అనన్యా బిర్లా క్రికెట్ వ్యాపారంలో సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్ గా నిలుస్తున్నారు. దీంతో, ఇప్పుడు కావ్య వర్సెస్ అనన్య పోరు మొదలైంది. ఎవరి ఆస్తులు ఎంత.. ఎవరి వ్యాపారం ఏంటి..సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓనర్ కావ్య మారన్ కు ఐపీఎల్ లో మంచి క్రేజ్ ఉంది. కొన్నేళ్లుగా ఐపీఎల్ లో మోస్ట్ పాపులర్ లేడీ ఓనర్‌గా ఆమె కొనసాగుతున్నారు. వేలంలో ..గ్రౌండ్‌లో టీమ్ గెలిచిన సమయంలో ఇచ్చే చిరునవ్వుకు ఫిదా కావాల్సిందే. కాగా, తాజాగా ప్రముఖ పారిశ్రామికవేత్త కుమార మంగళం బిర్లా కుమార్తె అనన్యా బిర్లా ఆర్‌సీబీ మేనేజ్‌మెంట్‌లో చేరడం లీగ్‌లో హాట్ టాపిక్‌గా మారింది.ఆదిత్య బిర్లా గ్రూప్ ఏకంగా రూ. 16,706 కోట్లతో ఈ జట్టును దక్కించుకోవడంతో అనన్య ఇప్పుడు ఆర్‌సీబీకి ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నారు.నెటిజన్లు ఆమెను 'నేషనల్ క్రష్' అని, ఆర్‌సీబీకి దొరికిన 'లక్కీ చార్మ్' అంటూ పోస్టింగ్స్ చేస్తున్నారు. ఆర్‌సీబీ వర్సెస్ ఎస్ఆర్‌హెచ్ ఓపెనింగ్ మ్యాచ్‌లో ఆట కంటే కూడా అనన్య, కావ్యల మీదనే కెమెరాలు ఎక్కువగా ఫోకస్ చేశాయి. సోషల్ మీడియా వేదికగా ఇద్దరి మద్దతు దారులు తమ అనుకూల పోస్టింగ్స్ తో చెలరేగారు. ఇక.. అనన్యా బిర్లా వ్యాపారవేత్త తో పాటుగా ఇంటర్నేషనల్ పాప్ సింగర్. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ లో చదువుకున్న ఆమె, 17 ఏళ్ల వయసులోనే 'స్వతంత్ర మైక్రోఫిన్' సంస్థను స్థాపించి సక్సెస్ అయ్యారు. సంగీత రంగంలోనూ పట్టు ఉంది. డబ్బు పరంగా చూస్తే అనన్యా బిర్లా, కావ్య మారన్ కంటే చాలా ముందున్నారు. బిర్లా కుటుంబానికి సుమారు 19.1 బిలియన్ డాలర్ల ఆస్తులు ఉంటే, మారన్ కుటుంబానికి 2.57 బిలియన్ డాలర్ల ఆస్తులు ఉన్నాయి.



# బిగ్‌బాస్ బ్యూటీతో మహమ్మద్ సిరాజ్ డేటింగ్..?

టీమిండియా స్టార్ పేసర్, హైదరాబాద్ డీఎస్పీ మహమ్మద్ సిరాజ్.. బిగ్ బాస్ ఫేమ్ మహిరా శర్మతో పీకల్లోతు ప్రేమలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ ఇద్దరూ ఒకే కాఫీ షాప్‌లో కలిసి కనిపించిన వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఈ కాఫీ షాప్ నుంచి ఈ ఇద్దరూ విడివిడిగా బయటకు వచ్చినప్పటికీ, ఒకే సమయంలో అక్కడే ఉండటంతో సందేహాలు మొదలయ్యాయి. వీరిద్దరూ కలిసి క్వాలిటీ టైమ్ గడిపారని, ఈ ఇద్దరి మధ్య సంథింగ్ సంథింగ్ నడుస్తుందని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు.అయితే ఈ డేటింగ్ వార్తలపై మహమ్మద్ సిరాజ్, మహిరా శర్మ ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. అలాగని ఖండించను లేదు. సిరాజ్, మహిరా శర్మ డేటింగ్‌లో ఉన్నారని వార్తలు రావడం ఇదే తొలిసారి కాదు. 2024 చివర్లోనే ఈ ప్రచారం మొదలైంది. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఒకరినొకరు ఫాలో అవ్వడం, ఫొటోలకు లైక్ చేసుకోవడంతో ఈ పుకార్లు మొదలయ్యాయి. గతేడాది ఈ డేటింగ్ వార్తలను సిరాజ్ ఖండించాడు. అవన్నీ అవాస్తవం, నిరాధారమైనవని ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో పెట్టాడు. ఆ వెంటనే ఆ పోస్ట్‌ను తొలగించాడు. మహిరా కూడా ఈ పుకార్లను ఖండించింది. తాను ఎవరితోనూ డేటింగ్‌లో లేనని, తన కెరీర్‌పై మాత్రమే ఫోకస్ పెట్టానని స్పష్టం చేసింది. కానీ ప్రతీ సెలెబ్రిటీ కపుల్ ఇలానే చెబుతుందని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు.ఐపీఎల్ 2026 సీజన్ నేపథ్యంలో మహమ్మద్ సిరాజ్ గుజరాత్ టైటాన్స్‌కు ఆడుతుండటంతో ఈ డేటింగ్ పుకార్లు మరోసారి తెరపైకి వచ్చాయి. పంజాబ్ కింగ్స్‌తో మరికాసేపట్లో ప్రారంభమయ్యే తొలి మ్యాచ్‌తో గుజరాత్ టైటాన్స్ తమ క్యాంపైన్‌ను ప్రారంభించనుంది. ఐసీసీ టీ20 ప్రపంచకప్ గెలిచిన జట్టులో సభ్యుడిగా ఉన్న సిరాజ్.. ఈ సీజన్‌లో మెరుగైన ప్రదర్శన చేయాలనే పట్టుదలతో ఉన్నాడు.  జమ్మూ కశ్మీర్‌లో 1997లో పుట్టిన మహిరా శర్మ.. మోడల్‌గా కెరీర్ ప్రారంభించింది. సీరియల్స్‌తో యాక్టింగ్‌వైపు వచ్చింది. నాగిన్ 3 అనే సీరియల్‌లో 'చుర్ఛురి' పాత్రతో గుర్తింపు పొందింది. కుండలి భాగ్య, బేపనా ప్యార్ సీరియల్స్‌తో కూడా ఆమె పాపులారిటీని సొంతం చేసుకుంది. సల్మాన్ ఖాన్ హోస్ట్ చేసిన బిగ్ బాస్ హిందీ సీజన్ 13లో కంటెస్టెంట్‌గా పాల్గొని దేశవ్యాప్తంగా గుర్తింపు పొందింది. ఈ షోలో పరాస్ చాబ్రాతో ఆమె స్నేహం అప్పట్లో పెద్ద హాట్ టాపిక్ అయ్యింది. పంజాబీ ఇండస్ట్రీలో ఆమె ఒక టాప్ మోడల్.ముఖ్యంగా లెహంగా సాంగ్ ఆమెకు భారీ క్రేజ్ తెచ్చిపెట్టింది. ఈ పాట యూట్యూబ్‌లో 100 కోట్లకు పైగా వ్యూస్ సాధించింది. 'కదే హా కదే నా', 'లెంబర్గిన్ని' వంటి పంజాబీ సినిమాల్లో హీరోయిన్‌గా నటించారు. మహిరా శర్మకు ఇన్‌స్టాగ్రామ్‌లో లక్షలాది మంది ఫాలోవర్లు ఉన్నారు. ప్రస్తుతానికి ఆమె హిందీ వెబ్ సిరీస్‌లు , పంజాబీ సినిమా ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు.

# షాహీన్ అఫ్రిదిపై భారీ జరిమానా

పాకిస్థాన్ సూపర్ లీగ్ ఫ్రాంచైజీ లాహోర్ ఖలందర్స్ తమ స్టార్ ఫాస్ట్ బౌలర్ షాహీన్ అఫ్రిదిపై భారీ జరిమానా విధించింది. భద్రతా నిబంధనలను ఉల్లంఘించి నలుగురు వ్యక్తులను జట్టు బస చేస్తున్న హోటల్ గదిలోకి బలవంతంగా తీసుకెళ్లినట్లు ఆరోపణలు రావడంతో ఏకంగా రూ.10 లక్షలు (పాక్ కరెన్సీలో) ఫైన్ వేసింది. జట్టులో క్రమశిక్షణను కాపాడటం, జవాబుదారీతనాన్ని నిర్ధారించే క్రమంలోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఫ్రాంచైజీ ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. పంజాబ్ పోలీసులు పీఎస్ఎల్ సీఈఓ సల్మాన్ నసీర్ కు రాసిన లేఖలో అఫ్రిదితో పాటు ఆ జట్టు ఆటగాడు సికిందర్ రజాపై తీవ్ర ఆరోపణలు చేసినట్లు న్యూస్18 ఇంగ్లీష్ పేర్కొంది. నలుగురు సందర్శకులను హోటల్ లోకి అనుమతించాలని వీరు కోరగా భద్రతా సిబ్బంది నిరాకరించారు.అయినా సరే వారు ఆ నలుగురిని గదిలోకి తీసుకెళ్లారని, దాదాపు మూడు గంటల పాటు అక్కడే ఉన్నారని పోలీసులు పేర్కొన్నారు. ఈ ఏడాది జరిగిన పీఎస్ఎల్ సీజన్ లో



లాహోర్ జట్టు పేలవ ప్రదర్శనతో టోర్నీ నుంచి నిష్క్రమించిన విషయం అందరికీ తెలిసిందే. వివాదాలు కూడా ఈ జట్టును వెంటాడుతున్నాయి.ఈ ఘటనపై లాహోర్ ఖలందర్స్ యాజమాన్యం స్పందిస్తూ, క్రమశిక్షణతో జవాబుదారీతనం ప్రదర్శించే ఉద్దేశంతోనే షాహీన్ షా అఫ్రిదిపై పది లక్షల రూపాయల జరిమానాను స్వచ్ఛందంగా విధించినట్లు వెల్లడించింది. ఈ విషయమై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) కు పూర్తి వివరాలతో కూడిన వివరణను అధికారికంగా పంపినట్లు తెలియజేసింది. ఆటగాళ్లు, అధికారులు, ప్రేక్షకుల భద్రతను నిర్ధారించడంలో భద్రతా సిబ్బంది చేస్తున్న కృషిని ఫ్రాంచైజీ మనస్ఫూర్తిగా ప్రశంసించింది. నిబంధనలను ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించాలనే ఆలోచన ఆటగాళ్లకు లేదని, కేవలం ఒక చిన్న అపార్థం వల్లే ఈ సమస్య తలెత్తిందని ఫ్రాంచైజీ యాజమాన్యం వివరించింది. అయితే భద్రతా ప్రోటోకాల్స్ పట్ల తమకు పూర్తి గౌరవం ఉందని వారు పునరుద్ఘాటించారు. మరోవైపు భద్రతా ఉల్లంఘన ఘటనకు తాను పూర్తి బాధ్యత వహిస్తున్నానని సికిందర్ రజా స్పష్టం చేశాడు.

# రాజకీయాల్లోకి టెన్నిస్ దిగ్గజం లియాండర్ పేస్



పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. 2026 మార్చి 31న భారత టెన్నిస్ దిగ్గజం లియాండర్ పేస్ రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు, రాష్ట్ర మాజీ బీజేపీ అధ్యక్షుడు సుకాంత మజుందర్ సమక్షంలో ఆయన భారతీయ జనతా పార్టీలో చేరి కాషాయ కండువా కప్పుకున్నారు. ఈ చేరిక బీజేపీకి అదనపు బలాన్నిచ్చింది. యువతను ఆకర్షించే వ్యూహాత్మక అడుగుగా పార్టీ భావిస్తోంది. లియాండర్ పేస్ ఈ ఎన్నికల్లో పోటీ చేయకపోయినా, ప్రచారంలో కీలక పాత్ర పోషిస్తూ యువ ఓటర్లపై సానుకూల ప్రభావం చూపుతారని బీజేపీ నమ్ముతోంది.లియాండర్ పేస్ 1973 జూన్ 17న కోల్‌కతాలో క్రీడా నేపథ్యమున్న కుటుంబంలో జన్మించారు. ఆయన తండ్రి వెంకట్రామన్ 1972 మ్యూనిచ్ ఒలింపిక్స్‌లో హాకీ కాంస్యం సాధించగా, తల్లి జెన్నిఫర్ 1980 ఆసియా బాస్కెట్‌బాల్ జట్టుకు నాయకత్వం వహించారు. గత ఏడాది ఆయన తండ్రి కన్నుమూశారు.పేస్ 1996 అట్లాంటా ఒలింపిక్స్‌లో పురుషుల సింగిల్స్‌లో బ్రెజిల్‌కు చెందిన ఫెర్నాండో మెలిగెనిని ఓడించి కాంస్యం గెలిచారు. వ్యక్తిగత ఒలింపిక్ పతకం సాధించిన కేడీ జాదవ్ తర్వాత తొలి భారతీయుడు ఆయనే. ఆయనకు 1990 అర్జున, 1996 ఖేల్ రత్న, 2001 పద్మశ్రీ, 2014 పద్మభూషణ్ పురస్కారాలు లభించాయి. పురుషుల సింగిల్స్‌లో గ్రాండ్‌స్లామ్‌లు లేకున్నా డబుల్స్‌లో పేస్ చరిత్ర సృష్టించారు. పురుషుల డబుల్స్‌లో మొత్తం ఎనిమిది గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు (2012 ఆస్ట్రేలియన్ ఓపెన్ సహా పలుమార్లు ఫ్రెంచ్ ఓపెన్, వింబుల్డన్, యూఎస్ ఓపెన్) కైవసం చేసుకున్నారు.

# వైభవ్ సూర్యవంశీని భారత జట్టులోకి తీసుకోవద్దు..

● అశ్విన్ సంచలన వ్యాఖ్యలు.!



చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కేవలం 17 బంతుల్లోనే 52 పరుగులు చేసిన వైభవ్ ఆటతీరుకు అందరూ ఫిదా అయ్యారు. ఈ ప్రదర్శన తర్వాత అతడిని జాతీయ జట్టులోకి 'ఫాస్ట్ ట్రాక్' చేయాలని కొందరు నిపుణులు కోరుతున్నారు. అయితే, తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడిన అశ్విన్.. వైభవ్‌పై ఇప్పుడే అంచనాల భారం వేయవద్దని సూచించాడు."అతనికి ఇప్పుడే లక్ష్యాలు నిర్దేశించకండి. అతను ఇంకా పిల్లాడే. ఒకవేళ ఎంఎస్ ధోనీ 44 ఏళ్ల వరకు ఆడితే, వైభవ్ 40 ఏళ్ల వరకు ఆడినా అతనికి ఇంకా రెండున్నర దశాబ్దాల క్రికెట్ కెరీర్ మిగిలి ఉంది. అతడిని ప్రశాంతంగా వదిలేయండి, సమయం వచ్చినప్పుడు అతనే తన సత్తాతో భారత జట్టులోకి వస్తాడు. అతను టీమ్ ఇండియాకు ఆడటంలో సందేహం లేదు, కానీ అంత తొందర ఎందుకు?" అని అశ్విన్ ప్రశ్నించాడు. తన మాజీ జట్టుపై వైభవ్ చేసిన దాడిని అశ్విన్ కొనియాడాడు. వైభవ్ బ్యాట్ స్పీడ్ చూస్తుంటే ఆశ్చర్యం వేస్తోందని, అతని వద్ద ఉన్న ఆత్మవిశ్వాసం అసాధారణమని పేర్కొన్నాడు. 15 ఏళ్లు నిండిన కొద్ది రోజుల్లోనే, 15 బంతుల్లోనే హాఫ్ సెంచరీ బాది తన వయస్సును స్కోరు బోర్డుపై చూపించాడని చమత్కరించాడు. "వైభవ్ దాటికి సీఎస్‌కే బౌలర్ల వద్ద సమాధానం లేదు. మైదానంలో వారు పూర్తిగా డీలా పడిపోయారు. రాజస్థాన్ రాయల్స్ ఈ ప్రదర్శన ద్వారా తాము కూడా ఈ టోర్నీలో అత్యంత శక్తివంతమైన జట్టు అని చాటిచెప్పారు" అని అశ్విన్ విశ్లేషించాడు.

# రిటైర్‌మెంట్‌పై ఊహాగానాలకు మహ్మద్ షమీ చెక్

సీనియర్ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీకి టీమిండియాలోకి దారులన్నీ దాదాపు క్లోజ్ అయిన విషయం తెలిసిందే. వయసు ప్రభావం, ఫిట్‌నెస్ సమస్యలను కారణంగా చూపుతూ.. సెలెక్షన్ కమిటీ షమీ పేరును పరిగణలోకి తీసుకోవట్లేదు. దీంతో దేశవాళీలో సత్తా చాటుతున్నా.. షమీకి మాత్రం పిలుపురావడం లేదు. గతంలో టెస్టులు, వన్డేలు, టీ20 ఇలా మూడు ఫార్మాట్లలోనూ అదరగొట్టిన షమీని మళ్లీ టీమ్‌లోకి తీసుకోవాలని.. అతని అనుభవం ఎంతో ఉపయోగపడుతుందని మాజీలు కూడా సూచించారు. షమీ తన చివరి వన్డే.. 2025 మార్చి 9న ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో ఆడాడు. చివరి టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌ను 2025 ఫిబ్రవరి 2న ముంబైలో ఇంగ్లాండ్‌పై ఆడాడు. ఇక టెస్టు క్రికెట్ ఆడి మూడేళ్లకుపైనే అయింది. ఈ నేపథ్యంలోనే షమీ రిటైర్‌మెంట్ విషయంపై క్లారిటీ ఇచ్చేశాడు.'ది శుభంకర్ మిశ్రా షో' మహ్మద్ షమీ మాట్లాడుతూ.. తాను అలసిపోయినప్పుడు క్రికెట్ వీడ్కోలు పలుకుతానని.. ప్రస్తుతానికి రిటైర్‌మెంట్ గురించి ఆలోచించడం లేదని స్పష్టం చేశాడు. రిటైర్‌మెంట్ ఆలోచన మనల్ని మరింత వెనక్కి లాగుతుందని.. ఆ ఆలోచన వస్తే అప్పటికే అలసిపోయారని అర్థమన్నారు. ఏ రోజు ఉదయాన్ని తాను నిద్రలేచిన తరువాత విసుగు పుడుతుందో..




అదే రోజు ఆటకు గుడ్ బై చెబుతానని అన్నాడు. బద్ధకం వచ్చినా.. విసుగు పుట్టినా.. అలసిపోయినా రిటైర్‌మెంట్ ప్రకటిస్తానని వెల్లడించాడు. ప్రస్తుతం తనకు బద్ధకం లేదని.. ఆటను ఆస్వాదిస్తున్నానని చెప్పుకొచ్చాడు షమీ. ఒక బౌలర్‌గా తాను వందశాతం తన బాధ్యతలు నెరవేరుస్తానని.. తనపై ఉంచిన అంచనాలకు అనుగుణంగా రాణిస్తానని అన్నాడు. గత సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున ఆడిన షమీ.. ఈసారి లక్నో సూపర్ జెయింట్స్ టీమ్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. షమీపై ా=ఎ టీమ్ భారీ అంచనాలు పెట్టుకోగా.. ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. ఐపీఎల్ మినీ వేలానికి ముందు గుజరాత్ టైటాన్స్ టీమ్‌తో ట్రేడ్ డీల్ చేసుకుంది. లక్నో తరఫున దుమ్ములేపి.. టీమిండియా జెర్సీలో షమీని మళ్లీ చూడాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

# శర్వా 'బైకర్'కు సెన్సార్ పూర్తి...

## ఏప్రిల్ 3న గ్రాండ్ రిలీజ్



యంగ్ హీరో శర్వానంద్ ప్రధాన పాత్రలో నటిస్తున్న హై-ఆక్టేన్ స్పోర్ట్స్ ఫ్యామిలీ డ్రామా 'బైకర్' విడుదలకు సిద్ధమైంది. తాజాగా ఈ చిత్రం సెన్సార్ బోర్డు నుంచి యూ/ఏ (ఖ/ూా) సర్టిఫికెట్ పొందింది. దీంతో సినిమా విడుదలకు అన్ని అడ్డంకులూ తొలగిపోయాయి. ఈ చిత్రాన్ని ఏప్రిల్ 3న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ప్రముఖ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ నిర్మించిన ఈ సినిమాకు అభిలాష్ రెడ్డి కంకర దర్శకత్వం వహించారు. తమిళనాడులో ఈ చిత్రాన్ని థింక్ స్టూడియోస్ విడుదల చేస్తోంది. "ఇక అతడిని ఆపడం ఎవరి తరమూ కాదు" అనే క్యాప్షన్‌తో రిలీజ్ పోస్టర్‌ను విడుదల చేసి, విడుదల తేదీని ఖరారు చేసింది.

ఈ సినిమాలో సీనియర్ నటుడు రాజశేఖర్ 'బుల్లెట్' సునీల్ అనే కీలకమైన పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ వీడియోలో, భారత రేసర్లు ఓడిపోవడానికి పుట్టలేదని నిరూపించాలనే తపన ఉన్న మాజీ మోటోక్రాస్ రేసర్‌గా రాజశేఖర్ పాత్ర ఆకట్టుకుంది. ఆయన కెరీర్‌లో 18 ఇండియన్ ఛాంపియన్‌షిప్‌లు, 57 సౌత్ జోన్ టైటిల్స్ గెలిచినట్టు చూపించారు.

'బైకర్' చిత్రంలో శర్వానంద్ సరసన మాళవిక నాయర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, బ్రహ్మాజీ, అతుల్ కులకర్ణి ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. డేరింగ్ బైక్ రేసర్‌గా కనిపించడం కోసం శర్వానంద్ పూర్తిగా మేకోవర్ అయ్యారు. ఈ చిత్రానికి జిబ్రాన్ సంగీతం అందిస్తుండగా, జె. యువరాజ్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు చేపట్టారు. భారీ అంచనాల మధ్య ఈ స్పోర్ట్స్ డ్రామా ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతోంది.

# అందుకే వారిని పట్టించుకోవడం మానేశా

మెగా డాటర్ నిహారిక కొణిదెల నిర్మాతగా తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకునే ప్రయత్నంలో ఉన్నారు. ఆమె 'పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్' బ్యానర్‌పై సంగీత్ శోభన్, నయన్ సారిక జంటగా నటించిన చిత్రం 'రాకాస'. మానస శర్మ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ఏప్రిల్ 3న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో నిహారిక తనపై వస్తున్న విమర్శలకు ఘాటుగా సమాధానమిచ్చారు.

నిర్మాతగా కెరీర్ ప్రారంభించినప్పటి నుండి తనపై ఎన్నో విమర్శలు వస్తున్నాయని నిహారిక ఆవేదన వ్యక్తం చేశారు. "నేను ఏం చేసినా తప్పు పట్టేవాళ్లు ఉంటూనే ఉంటారు. 'కమిటీ కుర్రోళ్లు' సినిమాతో 11 మంది కొత్తవాళ్లను పరిచయం చేసినప్పుడు.. ఎందుకు ఇదంతా? తెలిసిన వాళ్లతో సినిమాలు చేయొచ్చు కదా అన్నారు. ఇప్పుడు 'రాకాస' వంటి హై-వోల్టేజ్ వీఎఫ్ఎక్స్ సినిమా చేస్తుంటే... మళ్లీ చిన్న కథలే చేయొచ్చు కదా అని సలహాలు ఇస్తున్నారు. నేనేం చేసినా మాటలు అనేవాళ్లు అంటూనే ఉంటారు, అందుకే వారిని పట్టించుకోవడం మానేశాను" అని ఆమె తెలిపారు. నిర్మాతగా ప్రతి సినిమా తనకు ఒక పాఠమని, నిరంతరం నేర్చుకుంటూనే ఉంటానని నిహారిక తెలిపారు. "నాకు కొణిదెల కుటుంబం ఎంత ముఖ్యమో, నా 'పింక్ ఎలిఫెంట్' టీమ్ కూడా అంతే ముఖ్యం. నేను చేయాలనుకున్నది చేస్తూనే ఉంటాను" అని ధీమా వ్యక్తం చేశారు.



# అందరినీ అలరించే కథ

ఒజి, శ్రీ సీతా రాముల కల్యా ణం చూత ము రారండి, అన్న య్య, ప్రేమ కోసం, శివ రామరాజు లాంటి బ్లాక్ బస్టర్ సినిమాలతో అలరించిన హీరో వెంకట్ సినిమాల్లోకి కమ్ బ్యాక్ ఇస్తున్నారు. విఆర్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ లో వెంకట్ హీరోగా రూపొందుతున్న మాస్ కమర్షియల్ ఎంటర్ టైనర్ 'హరుడు'. రాజ్ తాళ్లూరి దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా మేకర్స్ సినిమా రిలీజ్ డేట్ ప్రకటించారు. సమ్మర్ స్పెషల్ గా మే 8న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. "ఇది పూర్తిగా మాస్ కమర్షియల్ ఎంటర్ టైనర్. ప్రేక్షకులు కోరుకునే అన్ని ఎలిమెంట్స్ ఇందులో వుంటాయి. ఇది అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించే కథ. వెంకట్‌కి ఇది మంచి కమ్ బ్యాక్ మూవీ అవుతుంది"అని చిత్ర నిర్మాతలు తెలియజేశారు. ఈ చిత్రంలో హెబ్బాపటేల్, సలోని, నాటషా, అలీ, సుమన్,రవి వర్మ, సుభాశ్రీ కీలక పాత్రలు పోషిస్తున్నారు.



# అనుష్క 'కథనార్' ట్రైలర్ వచ్చేసింది..

## హాలీవుడ్ స్థాయిలో ఫాంటసీ హారర్ థ్రిల్లర్!

స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి ప్రధాన పాత్రలో నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'కథనార్' ట్రైలర్ విడుదలైంది. మలయాళంలో భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ పీరియాడిక్ ఫాంటసీ హారర్ థ్రిల్లర్ ట్రైలర్, ప్రేక్షకులలో సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. హాలీవుడ్ స్థాయి విజువల్స్, ఉత్కంఠభరితమైన సన్నివేశాలతో ఈ ట్రైలర్ సోషల్ మీడియాలో విశేష స్పందన దక్కించుకుంటోంది.

రోజిన్ థామస్ దర్శకత్వంలో శ్రీ గోకులం మూవీస్ బ్యానర్‌పై గోకులం గోపాలన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో జయసూర్య, ప్రభుదేవా, వినీత్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. 13వ శతాబ్దం నాటి కథాంశంతో రూపొందుతున్న ఈ సినిమాలో అనుష్క పాత్ర ఎంతో గంభీరంగా, మిస్టరీతో కూడుకుని ఉన్నట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. పీరియాడిక్ సెట్టింగ్స్, వీఎఫ్ఎక్స్ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. మలయాళంతో పాటు తెలుగు, తమిళం, హిందీ, కన్నడ భాషల్లో ఈ సినిమాను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

'బాహుబలి' తర్వాత సరైన విజయం కోసం ఎదురుచూస్తున్న అనుష్కకు ఈ సినిమా ఎంతో కీలకంగా మారింది. ఇటీవల ఆమె నటించిన 'ఘాటీ' ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో 'కథనార్' చిత్రంలో అనుష్క పోషిస్తున్న శక్తిమంతమైన పాత్ర ఆమె కెరీర్‌కు మళ్లీ ఊపునిస్తుందని అభిమానులు గట్టి నమ్మకంతో ఉన్నారు. ఈ సినిమాతో స్వీటీ బలంగా కంబ్యాక్ ఇస్తుందని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.






# సల్మాన్ సరసన నయన్..

## వంశీ పైడిపల్లి సినిమాలో అధికారిక ప్రకటన

బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్, టాలీవుడ్ దర్శకుడు వంశీ పైడిపల్లి కాంబినేషన్‌లో రాబోతున్న భారీ చిత్రంపై ఓ కీలక అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమాలో హీరోయిన్‌గా లేడీ సూపర్ స్టార్ నయనతారను ఖరారు చేసినట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఈ ప్రకటనతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ (ఎస్‌వీసీ) బ్యానర్‌పై అగ్ర నిర్మాతలు దిల్ రాజు, శిరీష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇది వారి 63వ చిత్రం ఈ ప్రాజెక్ట్‌లోకి నయనతారకు స్వాగతం పలకడం గౌరవంగా భావిస్తున్నామని, 'ది క్వీన్' అడుగుపెట్టిందని నిర్మాణ సంస్థ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. ఇప్పటికే నయనతార బాలీవుడ్‌లో షారుఖ్ ఖాన్ సరసన 'జవాన్' చిత్రంలో నటించి భారీ బ్లాక్‌బస్టర్‌ను తన ఖాతాలో వేసుకున్నారు. ఆ సినిమాతో ఉత్తరాది ప్రేక్షకులను సైతం మెప్పించిన ఆమె, ఇప్పుడు మరో అగ్ర కథానాయకుడు సల్మాన్ ఖాన్‌తో జతకట్టడం సినీ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది. తెలుగు దర్శకుడు, టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ కలిసి చేస్తున్న ఈ పాన్-ఇండియా ప్రాజెక్ట్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.



# పొరపాటున అలా మాట్లాడాను..

## 'పెద్ది' టీమ్‌కు ఎస్‌కేఎన్ క్షమాపణ





మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న 'పెద్ది' సినిమా బృందానికి ప్రముఖ నిర్మాత ఎస్‌కేఎన్ బహిరంగంగా క్షమాపణలు తెలిపారు. 'పెద్ది' విడుదల వాయిదా పడిందంటూ తాను చేసిన వ్యాఖ్యలు పొరపాటని, వాటిని వెనక్కి తీసుకుంటున్నట్లు ఓ వీడియో ద్వారా స్పష్టం చేశారు.

అసలేం జరిగిందంటే.. ఎస్‌కేఎన్ తన సొంత నిర్మాణ సంస్థలో వస్తున్న 'చెన్నై లవ్ స్టోరీ' సినిమా విడుదల తేదీని ప్రకటించే క్రమంలో నిన్న రాత్రి 'పెద్ది' గురించి మాట్లాడారు. ఏ పెద్ద సినిమా విడుదలయ్యే తేదీలో తమ చిత్రాన్ని తీసుకురావొద్దనే ఉద్దేశంతోనే తాను అలా వ్యాఖ్యానించానని, కానీ అది పొరపాటుగా దొర్లిందని వివరించారు.

ఈ సందర్భంగా 'పెద్ది' సినిమా గురించి ఆయన సానుకూలంగా మాట్లాడారు. ఆ చిత్రం అనుకున్న సమయానికే విడుదలై ఘన విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. నిర్మాత ఎస్‌కేఎన్ తాజా వివరణతో ఈ అంశంపై నెలకొన్న గందరగోళానికి తెరపడినట్లయింది.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com